ప్రజాశక్తి

ఆదివారం 27 నవంబర్ 2022 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

'గ్రీన్‌టెక్' ఫ్యాక్టరీని పరిశీలిస్తున్న డివి.కృష్ణ, మురళీకృష్ణ, సోమోజు నాగరాణి తదితరులు; అంతర్‌చిత్రంలో విద్యార్థులకు పరామర్శ

వెంటనే 'గ్రీన్‌టెక్'ను తరలించాలి

- సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ డిమాండ్
- ఫ్యాక్టరీని పరిశీలించిన నేతలు
- అస్వస్థతకు గురైన విద్యార్థులకు పరామర్శ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ప్రజల ప్రాణాలను హరిస్తున్న గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీని ఈ ప్రాంతం నుండి వెంటనే తరలించాని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని షేర్ మహ్మద్‌పేట గ్రామ సమీపంలోని రామచంద్రునిపేట రోడ్లో గల గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీని శనివారం సిపిఎం నాయకులు పరిశీలించారు. ఫ్యాక్టరీ యాజమాన్య ప్రతినిధులు మణికంఠ, నాగేశ్వరరావులను ఫ్యాక్టరీలో జరుగుతున్న ఉత్పత్తి, వెలువడుతున్న కాలుష్యాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా డివి.కృష్ణ మాట్లాడుతూ గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీని తొలగించాలని డిమాండ్ చేస్తూ మొదటగా సిపిఎం ఆధ్వర్యాన అఖిలపక్షం ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. గ్రామస్తులను కలుపుకొని ఎన్నో పోరాటాలు చేశామన్నారు. కోవిడ్ సమయంలోనూ 2500 మంది నుండి సంతకాలను సేకరించామని తెలిపారు. తహశీల్దారు, ఎంపిడిఒ కార్యాలయాలను ముట్టడించి ఫ్యాక్టరీ తొలగించాలని వినతిపత్రాలు సమర్పించిన విషయాన్ని గుర్తు చేశారు. ఫ్యాక్టరీ నుండి వెలువడుతున్న కాలుష్యంపై మొదట యాజమాన్యం బుకాయించినా, అధికార పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు రకరకాల వాదనలు చేసినా....ప్రజల ముందు వాస్తవాన్ని సిపిఎం ఉంచగలిగిందన్నారు. ఈనెల 22న ఫ్యాక్టరీ నుండి వెలువడిన కాలుష్యంతో సమీపంలో గల పాఠశాల విద్యార్థులు ఐదుగురు అస్వస్థతకు గురయ్యారని పేర్కొన్నారు. దీంతో విద్యార్థులను, వారి (మిగతా 6లో)

భూముల రీ సర్వే లోపభూయిష్టం

- ప్రభుత్వ, ప్రైవేటు భూములు కలగాపులగం
- విస్తీర్ణంలో వ్యత్యాసాలు
- కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో 236 గ్రామాల్లో సర్వే

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి, డెస్క్

జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకంలో భాగంగా జరుగుతున్న రీ సర్వే తప్పుల తడకగా సాగుతోంది. ల్యాండ్‌పార్శిల్ మ్యాప్‌ల్లో (ఎల్‌పిఎం) తీవ్ర లోపాలు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వ, ప్రయివేటు భూములు ఒకే ఎల్‌పిఎంలో నమోదవుతున్నాయి. మరోపక్క రీ సర్వే ప్రక్రియలో భూవిస్తీర్ణంలో వస్తున్న వ్యత్యాసాలు భూ యజమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.

మొదటి, రెండో దశల్లో కృష్ణాజిల్లాలోని 100 గ్రామాలకు సంబంధించిన 77,172 ఎకరాల 80 సెంట్లు విస్తీర్ణంలో భూముల రీ సర్వే పూర్తయినట్లు జిల్లా యంత్రాంగం ప్రకటించింది. ఈ గ్రామాల్లో సర్వే సంఖ్యలను మార్చి 52,092 ల్యాండ్ పార్శిల్ మ్యాప్ (ఎల్‌పిఎం)లు కేటాయించారు. ప్రభుత్వ, ప్రయివేటు భూములు ఒకే ఎల్‌పిఎం ఇచ్చారు. దీంతో ప్రభుత్వ భూములు కూడా రిజిస్ట్రేషన్ జరిగిపోయే ప్రమాదం ఉందని అధికార యంత్రాంగం ఆందోళన చెందుతోంది. వివిధ రిజిస్ట్రేషన్ విలువలున్న భూములను ఎల్‌పిఎంలో కలిపివేశారు. భూముల రిజిస్ట్రేషన్ల విలువలు నిర్ధారించడం సంక్లిష్టంగా మారింది. భూములు విలువల ఆధారంగానే నిర్ధేశించిన ఫీజులు చెల్లించి రిజిస్ట్రేషన్లు చేయించుకోవడానికి వీలవుతుంది.

సర్వే సంఖ్య ఆధారంగానే రిజిస్ట్రేషన్లు

రీ సర్వే పూర్తయిందని 13 నోటిఫికేషన్ ఇచ్చిన గ్రామాల్లో పూర్వపు సర్వే సంఖ్యలను పక్కనపెట్టి ఎల్‌పిఎం ఆధారంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిర్వహించాలని రిజిస్ట్రేషన్ శాఖ రాష్ట్ర అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సర్వే పూర్తయిన 100 గ్రామాలకుగాను 51 గ్రామాల్లో ఎల్‌పిఎం ఆధారంగా రిజిస్ట్రేషన్లు నిర్వహించేందుకు జిల్లా అధికారులు సన్నద్ధమయ్యారు. ఎల్‌పిఎంలలో ఉన్న లోపాలను గుర్తించి విరమించుకున్నారు. ఎల్‌పిఎంలలో చోటుచేసుకున్న లోపాలను సవరించడానికి పూనుకున్నారు.

భూ విస్తీర్ణంలో వ్యత్యాసాలు

పామర్రు మండలం కనుమూరులో పర్చూరి కృష్ణమూర్తికి 3.30 ఎకరాల భూమి ఉంది. రీ సర్వేలో మూడు సెంట్లలో వ్యత్యాసం చోటు చేసుకుంది. సెంటు రూ.27 వేల చొప్పున మూడు సెంట్లకు మొత్తం రూ. 81 వేల విలువైన స్థిరాస్తి కోల్పోవాల్సి వచ్చిందని ఆ వ్యక్తి వాపోతున్నారు. గడివాడ రూరల్ మండలం బొమ్ములూరులో అట్లూరి శేషగిరి కుటుంబానికి 5.91 ఎకరాల్లో కొంత వ్యవసాయ భూమి, మరికొంత ఆక్వా చెరువు ఉంది. రీ సర్వేలో 70 సెంట్లు కోల్పోయినట్లు బాధితుడు వాపోతున్నాడు. మళ్లీ సర్వే చేసి లోపాలు సవరించాలని అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. రీ సర్వేకు ముందు ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్సు (రెవెన్యూ రికార్డుల్లో లోపాలు సవరించడం) చేయాలి. ఆ తర్వాత గ్రామ సరిహద్దులను నిర్ణయించి భూ యజమానులకు నోటీసులు అందించాలి. చాలాగ్రామాల్లో నోటీసులు ఇవ్వకుండానే రీ సర్వేను పూర్తి చేస్తున్నారు. ఈ క్రమంలో సమస్యలు మరింతగా పెరిగిపోతున్నాయి.

ఎన్‌టిఆర్ జిల్లాలో 14 గ్రామాల్లో రీ సర్వే పూర్తి

ఎన్‌టిఆర్ జిల్లాలో భూ రికార్డుల స్వచ్ఛీకరణ, సమగ్ర భూముల రీసర్వే ప్రక్రియ కొనసాగుతోంది. జిల్లాలోని 41 గ్రామాల్లో డ్రోన్ ఫ్లైయింగ్ పూర్తి చేశారు. 14 గ్రామాల్లో భూముల రీసర్వే పూర్తయింది. తిరువూరు, నందిగామ రెవెన్యూ డివిజన్ల పరిధిలో గల విస్సన్నపేట, గంపలగూడెం, తిరువూరు, ఎ.కొండూరు, రెడ్డిగూడెం, జగ్గయ్యపేట, కంచికచర్ల, వత్సవాయి మండలాల్లోని 136 గ్రామాల్లో భూ సర్వే చేపట్టారు. 14 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్, మరో 14 గ్రామాల్లో గ్రౌండ్ వాలిడేషన్, 41 గ్రామాల్లో డ్రోన్ ఫ్లయింగ్ పూర్తయింది. పెండింగ్‌లో ఉన్న గ్రామాల్లో 13వ నోటిఫికేషన్ జారీ చేసి రీ సర్వే పూర్తి చేస్తున్నారు. జగ్గయ్యపేట మండలం షేర్ మహ్మద్‌పేట, కంచికచర్ల మండలం పరిటాల, ఎ.కొండూరు మండలం వామకుంట్ల, తిరువూరు మండలం మారేపల్లి, ఆంజనేయపురం, ముష్టికుంట్ల, చిట్యాల, విస్సన్నపేట మండలం చంద్రుపట్ల, గంపలగూడెం మండలం గంపలగూడెం, రాజవరం, చన్నవరం, అనుమోలంక, కనుమూరు, వినగడప గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేశారు. వీటికి సంబంధించి భూ హక్కు పత్రాల (ల్యాండ్ పార్శిల్ మ్యాప్-ఎల్‌పిఎం) ముద్రణ ప్రక్రియ తుది దశలో ఉంది. భూ యజమానులకు పంపిణీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. సర్వే పూర్తయిన గ్రామాల్లో రికార్డుల్లోని వివరాలను క్షేత్రస్థాయి సర్వే వివరాలతో పున:పరిశీలిస్తున్నారు. భవిష్యత్‌లో భూయజమానులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, వివాదాలకు తావులేకుండా శాశ్వత ప్రతిపాదికన ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో భూముల హద్దులను తెలిపే భూరక్ష హద్దు రాళ్ల ఏర్పాటు చేస్తున్నారు.

బహిరంగ సభలో ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

నూతన విద్యావిధానం పేరుతో

విద్యార్థుల జీవితాలతో చెలగాటం

ఎస్‌ఎఫ్‌ఐ మహాసభలో పిడిఎఫ్ ఎంఎల్‌సి లక్ష్మణరావు

ప్రజాశక్తి - విస్సన్నపేట : నూతన విద్యావిధానం పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు విమర్శించారు. అందరికీ ఉచిత విద్యనందించే బాధ్యత ప్రభుత్వాలదేనన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ ఎన్టీఆర్ జిల్లా 49వ మహాసభ సందర్భంగా శనివారం విస్సన్నపేటలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిచారు. ర్యాలీలో వివిధ (మిగతా 6లో)

ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎం.ఎ.గఫూర్

కొలీజియం వ్యవస్థను రద్దు చేయాలి

లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక

ప్రజాశక్తి - విజయవాడ : న్యాయవ్యవస్థలో కొలీజియం పేరుతో సుప్రీంకోర్టు, హైకోర్టులలో న్యాయమూర్తుల నియామకం విషయంలో అట్టడుగు వర్గాలకు అన్యాయం జరుగుతున్న నేపథ్యంలో కొలీజియం వ్యవస్థను రద్దు చేయాలని లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ అన్నారు. లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో 73వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని విజయవాడలోని ఐక్యతాభవన్‌లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జల్లి విల్సన్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ రాజ్యాంగంలో కొలీజియం అంశం లేదని చెప్పారు. జడ్జిలను జడ్జిలే నియమించుకునే పద్ధతి (మిగతా 6లో)



బహుమతులు అందిస్తున్న మంత్రులు తానేటి వనిత, జోగి రమేష్ తదితరులు

పరిపూర్ణమైన విద్యకు మార్కులు ప్రామాణికం కాదు

- హోం మంత్రి తానేటి వనిత
- ఘనంగా ముగిసిన పాలీటెక్ ఫెస్ట్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మార్కులు తెచ్చుకోవటమే విద్యాభ్యాసం కాదని, జ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంచుకోవడమే విద్యని రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. సాంకేతిక విద్యా శాఖ ఆధ్వర్యాన మూడు రోజులుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పాలీ టెక్‌ఫెస్ట్-2022 ముగింపు కార్యక్రమం నగరంలోని ఎస్ఎస్ కన్వెన్షన్‌లో శనివారం జరిగింది. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ముఖ్య అతిథిగా హాజరైన వనిత మాట్లాడుతూ సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించే అద్భుతమైన ప్రాజెక్టులను రూపొందించిన విద్యార్థులు అభినందనీయులన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే (మిగతా 6లో)

కంచికచర్ల పంచాయతీ సమావేశం రసాభాసా

- కార్యదర్శి పనితీరుపై సర్పంచ్ ఆగ్రహం
- దళిత సర్పంచ్ వల్లనే అవమానిస్తున్నారని ఆరోపణ

ప్రజాశక్తి-కంచికచర్ల

కంచికచర్ల గ్రామ పంచాయతీ సర్వ సభ్య సమావేశంలో సర్పంచ్, ఇతర పాలక వర్గ సభ్యులు ఇన్చార్జి కార్యదర్శి పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితురాలిని కావటం వల్లనే కార్యదర్శి అడుగడుగునా తమను అవమాన పరుస్థూ, గ్రామాభివద్ధికి తోడ్పడటం లేదని గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత ఆరోపించారు. కంచికచర్ల గ్రామ పంచాయతీ సర్వ సభ్య సమావేశం గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత అధ్యక్షుతన శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగింది. సమావేశంలో ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, కార్యదర్శి కనగాల రవికుమార్, ఇతర పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు. మండల పరిషత్, గ్రామ పంచాయతీ నిధులతో చేపట్టిన, చేపటతటబోవు పలు అభివద్ధి పనులకు నిధులు కేటాయింపు, పనులు చేపట్టటానికి వర్క్స్ కమిటీ ఏర్పాటుకు ఎజెండా లో ప్రవేశ పెట్టి, ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వేల్పుల సునీత, వార్డు సభ్యులు ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పై ప్రస్తావించారు. ప్రతి సమావేశం లోనూ సభ్యులు ప్లస్తావించిన సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయటం లేదని, పేరుకే సర్పంచ్, వార్డు సభ్యులు పదవులని వాపోయారు. చేసిన పనులకు కార్యదర్శి బిల్లులు పెట్టటం లేదని, కనీసం ఆయా కాలనీల్లో అభివద్ధి పనులు జరిగే సమయంలో కార్యదర్శి కన్నెత్తి చూడటం లేదని సర్పంచ్ వేల్పుల సునీత సమావేశం వేదిక నుండి కిందకు వచ్చి కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ అంటే కనీసం గౌరవ మర్యాదలు కూడా లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా

వార్డులో జరిగే పనులకు తీర్మానం ఇచ్చే విషయం కూడా కార్యదర్శి చెప్పటం లేదని పలువురు సభ్యులు ధ్వజమెత్తారు. సర్పంచ్, వార్డు సభ్యులు నిలదీస్థున్నా కార్యదర్శి కనగాల రవికుమార్, కనీసం సమాధానం చెప్పకుండా, ఏంటి మీకు చెప్పేది అనే విధంగా పట్టించుకోకుండా సమావేశం నుండి బాధ్యతారాహిత్యంగా వెళ్ళిపోయారు. ఇదే కార్యదర్శి కొనసాగితే రాబోవు కాలంలో జరిగే సాధారణ సమావేశాలకు హాజరయ్యేది లేదని సర్పంచ్ అన్నారు.

చెరువులో పడి లారీ క్లీనర్ మృతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ప్రమాదవశాస్తూ చెరువులో పడి లారీ క్లీనర్ మతి చెందిన సంఘటన మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామ సమీపంలో శనివారం జరిగింది. మతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన లారీ క్లీనర్ షేక్ జానీ (35) గ్రామ సమీపంలో గల చెరువు వద్దకు కాలకృత్యాలకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. మతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నార. మదేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వ హాస్పిటల్ తరలించగా పోస్టుమార్టం నిర్వహించి అనంతరం బంధువులకు మతదేహాన్ని అప్పగించారు. మృతుని భార్య షేక్ జానమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

300 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - భవానీపురం : ప్రతిఒక్కరూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని స్టెప్ ఎహేడ్ ఫర్ ఈక్వాలిటీ (సేఫ్) అధ్యక్షురాలు జి. జ్యోస్న తెలిపారు. శనివారం సేఫ్, మణిపాల్, నేతాజీ హైస్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్, బ్రెస్ట్ అండ్ కార్నివాల్ క్యాన్సర్ ఎవేర్‌నెస్ ప్రోగ్రామ్‌లో భాగంగా భవానీపురం నేతాజీ హైస్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ పరీక్షలు, గుండెకు సంబంధించిన వ్యాధుల పరీక్షలు, ఇసిజి, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసనమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు 300 మంది వరకూ వివిధ పరీక్షలు చేయించుకున్నట్లు సేఫ్ కార్యదర్శి జి. వాణి ఈ సందర్భంగా తెలిపారు. నేతాజీ హైస్కూల్ డైరెక్టర్ కె. తిరుపతి రెడ్డి, సేఫ్ గౌరవ సభ్యులు ఎ. నీరజ, ఎం. శేషారత్నం పాల్గొన్నారు.

ఇందుగుపల్లి అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-వత్సవాయి : మండలంలోన ఇందుగుపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రెండున్నర లక్షల రూపా యలతో మంచినీటి ట్యాంకును నిర్మిస్తున్నట్లు కన్నెవీడు సొసైటీ అధ్యక్షులు వాసిరెడ్డి కష్ణారావు తెలిపార. అలాగే గ్రామంలో రైతు భరోసా కేంద్రం, మినీ వాటర్ ట్యాంక్ తదితర నిర్మాణ పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఎమ్మెల్యే సామినేని ఉదయ భాను ఆధ్వర్యంలో పనులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుగు పల్లి గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వైసిపి నాయకులు పోల్‌రెడ్డి మృతి

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 43వ డివిజన్ ఊర్మిళానగర్‌కు చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకులు మద్దిరాల పోల్‌రెడ్డి (75) అనారోగ్యంతో ఆసుపత్రికిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతిచెందారు. ఆయనకు కుమార్తె, ముగ్గురు కుమారులు వున్నారు. 43వ డివిజన్ కార్పొరేటర్ బాపతి కోటి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కంది శ్రీనివాస రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పోల్‌రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

రేపటి నుంచి విజయవాడ-విశాఖపట్నం మధ్య స్టార్‌లైనర్ సర్వీసు

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ - విశాఖపట్నం నగరాల మధ్య నూతనంగా స్టార్ లైనర్ (నాన్‌ఎసి స్లీపర్) సర్వీసు ఈ నెల 28న ప్రారంభిస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా ప్రజా రవాణా అధికారి యమ్ యేసుదానం తెలిపారు. ఈమేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ... విజయవాడ-విశాఖ రూట్ మధ్యలో ఈ నెల 28 నుంచి కొత్త సర్వీసును నడుపుతున్నామన్నారు. ఈ బస్సు 9330 సర్వీసు నంబర్‌తో పిఎన్ బస్‌స్టేషన్‌లో రాత్రి 11 గంటలకు బయలుదేరుతుందన్నారు. నగరంలోని బెంజిసర్కిల్, సిద్ధార్ధ ఇంజినీరింగ్‌కళాశాల, కామినేని హాస్పిటల్ (100 అడుగుల రోడ్డు), ఎనికే పాడు, రాజమండ్రి, అన్నవరం, గాజువాక మీదుగా విశాఖపట్నం మరుసటి రోజు ఉదయం 7 గంటలకుఈ సర్వీసు చేరుతుందన్నారు. అలాగే విశాఖపట్నం నుంచి 35102 సర్వీసు నెంబర్‌తో రాత్రి 9.45 గంటలకు బయలుదేరి, గాజువాక, అన్నవరం, రాజమండ్రి, ఎనికేపాడు, కామినేని హాస్పిటల్ (100 అడుగుల రోడ్డు) సిద్ధార్ధ ఇంజినీరింగ్ కాలేజి, బెంజిసర్కిల్ మీదుగా విజయవాడ మరుసటి రోజు ఉదయం 05.45 గంటలకు చేరుతుందన్నారు. విజయవాడ నుంచి అన్నవరం ఎగువ బెర్త్ పెద్దలకు రూ.580, చిన్న పిల్లలకు రూ. 490, అలాగే దిడువ బెర్త్ రూ. 630, పిల్లలకురూ. 450, విజయవాడ నుంచి విశాఖపట్నం ఎగువ బెర్త్ పెద్దలకు రూ. 860, పిల్లలకు రూ. 660, దిగువ బెర్త్ పెద్దలకు రూ. 930, పిల్లలకు రూ. 720 ఉంటుందని ఆర్ఎం దాస్ తెలిపారు. ఈ సదవకాశాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే రక్ష

- ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మైలవరం : ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే రక్ష అని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక ఎల్‌బిఆర్‌సిఇ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని విదార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె అప్పారావు, కళాశాల జాతీయ సేవా పథకం అధికారి డా.బి.శివ హరిప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డా.కె.హరినాథరెడ్డి, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడరూరల్ :** భారత రాజ్యాంగాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ స్థానిక టిడిపి నాయకులు నున్న గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దండు సుబ్రహ్మణ్యం రాజు, మండల పార్టీ అధ్యక్షులు గొడ్డల్ల చిన్న రామారావు, మండల ముస్లిం నాయకులు షేక్ నబి, ఎస్ సెల్ ప్రభుదాస్, నున్న పార్టీ అధ్యక్షులు కె శ్రీనివాస్ రెడ్డి, తెలుగు రైతు నాయకులు గుంటక సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి వత్సవాయి :** మండల విద్యాశాఖ కార్యాలయంలో, ప్రభుత్వ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి లహరి నాగరాజు నాయక్. పిఆర్పీలు ఏసు పోగు రవిబాబు. అజ్మీర్ రాంప్రసాద్, శీను, వెంకన్న, పుష్పలత పాల్గొన్నారు.అలాగే మండల పరిధిలోని కన్నెవీడు గ్రామంలోని అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలోని అంబెద్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించారు. ఎంపిటీసి లవడియా లక్ష్మి మంగతా నాయక్, ఉప సర్పంచ్ ఉప్పర విజయరావు, దారవత్ బాలాజీ పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

ప్రజాశక్తి -తిరువూరు : రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ రాజ్యాంగాన్ని, వ్యవస్తను తుంగలో తొక్కి ఫ్యాక్షనిస్తు రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని టిడిపి నియోజకవర్గ ఇంచా ర్జ్ శావల దేవదత్త ఆరోపించారు. భారత రాజ్యాంగ పరిరక్షణను కాపాడాలని దేవదత్తు ఆపార్టీ నాయకులతో కలిసి శనివారం స్థానిక బోసుబొమ్మ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు సింధు శ్రీను, ఇంజమర్ల, మోదుగు వెంకటేశ్వ రరావు, గొల్లమందల జెర్మియ, షేక్ అబ్దుల్ హుస్సేన్, పర్వతం శ్రీనివాసరావు, మాదల హరిచరణ్ (కిట్టు), ఉదార పు మార్కండేశ్వరరావు, కొమ్మినేని రా జేష్ ఖన్నా, గడిపర్తి సురేష్, యంద్రాతి చంద్రం, షేక్ రసూల్ , గోదా కేశవ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ :** నందిగామ పట్టణంలోని శాసన సభ్యుల కార్యాలయంలో భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు . పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు. అలాగే నందిగామ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు జీవరత్న ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. న్యాయవాదులు గోపి శ్రావణ్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు షేక్ దాదా హుస్సేన్, స్టాలిన్, గుంజు వాసు, కట్టా కిరణ్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** స్థానిక ఆర్‌కె ఇంజనీరింగ్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె రామకృష్ణయ్య, కళాశాల అధ్యాపక అధ్యాకేతర ఎన్ఎస్ఎస్ యూనిట్ అధ్యక్షులు వై కరుణాకర్ పాల్గొన్నారు.అలాగే డాక్టర్ ఎన్‌టిటిపియస్ మెయిన్ గేట్ వద్ద గల బాబాసాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎపిఎస్‌ఈబిఎస్‌సీ ఎస్‌టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ అమోద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ ఇంజనీర్ ఓ అండ్ ఎం పి అశోక్‌కుమార్ బ్రాంచ్ ప్రెసిడెంట్ ఎం ఉమా విజయ్‌చంద్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ చీఫ్ ఇంజనీర్ పి నవీన్‌గౌతమ్ ఎన్‌టిటి పిఎస్ సూపరిటిండెంట్ ఇంజనీర్ అడ్మినిస్ట్రేషన్ రాజారావు డిఈలు పాల్గొన్నారు. **ప్రజాశక్తిల-పెనుగంచిప్రోలు:** స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పద్మ కుమారి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గాంధీ, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ లక్ష్మీకుమారి పలు గ్రామపంచాయతీలో ఆయా సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కాకాని పద్మ, గ్రామ అభివద్ధి కమిటీ చైర్మన్ రవికుమార్ ఎంపీడీవో ప్రసాద్ రావు పలురు అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల :** స్థానిక సిపిఎం కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు కోట కళ్యాణ్, డివైయఫ్ఐ జిల్లా కార్యదర్శి యన్ నాగేశ్వరరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బెజ్జం భూషణం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల సునీత, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రవి కుమార్, యంపిటిసి బర్రె ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - వన్‌టౌన్ :** తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి సాదరబోయిన ఏడుకొండలు, పలువురు తెలుగుదేశం నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పేరాబత్తుల రమణ, ఈగల సాంబశివరావు, రాజగిరి అశోక్, జగదీష్, రాయన రాజా, పిళ్లా వెంకన్న తదితరులు పాల్గొన్నారు. రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిది పోతిన వెంకట మహేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీగర అధికార ప్రతినిధి స్టాలిన్ శంకర్, నగర కమిటీ ప్రధాన కార్యదర్శి మోబినా, కార్యదర్శులు బొట్ట సాయి పాల్గొన్నారు.

విజయవాడ బస్టాండ్‌లో...

మాట్లాడుతున్న కొట్టేటి

కంచికచర్లలో...

వన్‌టౌన్‌లో...

జనసేన పార్టీ కార్యాలయంలో...

పిఎన్ బస్‌స్టేషన్‌లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడ : భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు స్థానిక పిఎన్ బస్‌స్టేషన్ మెయిన్ ఎంక్వయిరీ వద్ద శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ బి శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ...డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆనాడు భారత రాజ్యాంగంలో పేర్కొన్న పౌరుల హక్కులు, విధుల గురించి ప్రతి ఒక్కరిలో అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీల్లోని మొదటి ఐదుగురు విజేతలకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆఫీసు స్టాప్, శానిటరీ వర్కర్లు, పలువురు ప్రయాణికులు పాల్గొన్నారు.

కేశినేని ఫౌండేషన్ ట్రస్టీ ఆధ్వర్యంలో...

టిడిపి నాయకులు కేశినేని ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కేశినేని శివనాద్ (చిన్ని) కార్యాలయంలో 73వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం శనివారం జరిగింది. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. తెలుగు మహిళా విజయవాడ పార్లమెంట్ అధ్యక్షురాలు, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, పార్లమెంట్ పార్టీ కార్యదర్శి , సీనియర్ టిడిపి నాయకులు కొట్టేటి హనుమంతరావు మాట్లాడుతూ...అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాస్వామ్యం, ప్రజా హక్కులను కాపాడటానికి టిడిపి పని చేస్తుందన్నారు. తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్‌కె ఆశ, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు పతావుల్లా, సీనియర్ నాయకులు కామా దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
ఆదివారం 27 నవంబర్ 2022

పులిగడ్డ విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-అవనిగడ్డ

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలలో పులిగడ్డ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు బహుమతులు సాధించినట్లు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జి వీరకుమార్ తెలిపారు. జిల్లా స్థాయిలో ఈనెల 15,16, 25 తేదీల్లో గుడివాడలోని

ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన ఈ పోటీలలో తమ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరచి బహుమతులు సాధించడంతోపాటు రాష్ట్రస్థాయిలో కబడ్డీ కోకో వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు.అండర్ 14 విభాగంలో కబడ్డి పోటీలకు ఎన్ బాలు, డి మనోజ్ కుమార్, బి ఎలీషా ఎంపికయ్యారన్నారు. ఖోఖో పోటీలకు ఎస్డి అబ్దుల్ రజాక్, పి అశోక్, భరత్ ఎంపికయ్యారని అండర్ 17 విభాగంలో కబడ్డీ పోటీలకు ఎల్ గోవర్ధన్, వై సోమనాథ్, పి చంద్రపాల్ నాయక్ ఎంపికయ్యారని తెలిపారు. ఖోఖో పోటీలకు ఎల్ మహేష్, పి హేమంత్ కుమార్, వాలీబాల్ పోటీలకు ఎల్ మహేష్ ఎం మురళీకృష్ణ వై.సోమనాథ్ ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రధానోపాధ్యాయులు ఎన్.టి.కుమార్, ఉపాధ్యాయురాలు పద్మజారాణి అభినందించారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని స్వతంత్రపురం బి.సి బాలుర వసతి గహానికి ప్రభుత్వం వారిచే మంజూరు చేయబడిన దుప్పట్లను శనివారం కోడూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ వెన్నా షైని చేతుల మీదగా విద్యార్థులకు పంపిణీ అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ వెన్న షైనీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బడుగు, బలహీన వర్గాలు అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. బీసీ హాస్టల్లోని విద్యార్థులు అందరూ పేదవారైనందున చలికాలంలో చలికి ఇబ్బందులు పడతారని ప్రభుత్వం గుర్తించి దుప్పట్లు అందజేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ మెండు అర్జునరావు, వెన్నా ప్రసాద్, హాస్టల్ వార్డెన్ జహిరున్నీసాబేగం, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్‌పై అనుచిత వ్యాఖ్యలు బాధాకరం : మండలి

ప్రజాశక్తి-అవనిగడ్డ

భారతదేశంలో ఇలాంటి పాలకులు అధికారంలోకి వస్తారని అంబేద్కర్ కూడా ఊహించి ఉండరని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. 73వ రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బుద్ధ ప్రసాద్ పాల్గొని విలేకరులతో మాట్లాడారు. జగన్ భారత రాజ్యాంగ విలువలను కాలరాస్తున్నారన్నారు. చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారితో అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడింది తీరు సరికాదన్నారు. రెండు పార్టీల ప్రజాప్రతినిధులు ఉన్నప్పుడు సమన్వయపర్చుకోవాలన్నారు. ప్రతిపక్ష పార్టీకి చెందిన మహిళా సర్పంచిని ఇలా ఏక వచనంతో మాట్లాడటం అవమానించడం తగదని బుద్ధ ప్రసాద్ సూచించారు.రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో రిటైర్డ్ జ్యుడీషియల్ ఉద్యోగి లంకపల్లి గోపాలరావు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలదండలు వేసిన అర్పించారు

మాట్లాడుతున్న మండలి బుద్ధప్రసాద్

11న ఐసిఇయు డివిజన్ 54వ మహాసభ

ప్రజాశక్తి-అవనిగడ్డ

జీవిత బీమా సంస్థ మచిలీపట్నం డివిజన్ 54వ మహాసభలు ఐసీఈయు ఆధ్వర్యంలో డిసెంబర్ 11వ తేదీన అవనిగడ్డలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు డివిజన్ జాయింట్ సెక్రెటరీ జి.కిషోర్ కుమార్ తెలిపారు. శనివారం మహాసభల సన్నాహక సమావేశం అవనిగడ్డ బ్రాంచ్

సమావేశంలో మాట్లాడుతున్న జి.కిశోర్‌కుమార్

కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఏర్పాట్లపై యూనియన్ నాయకులతో చర్చించి విలేకరులతో మాట్లాడారు. డివిజన్ వ్యాప్తంగా ఐదు జిల్లాల నుంచి 500 మంది కి పైగా ఎల్ఐసి ఉద్యోగులు ఈ మహాసభలకు హాజరుకానున్నారని తెలిపారు. వీరితో పాటు ఇతర కార్మిక సంఘాల నేతలు, జోనల్ ఆల్ ఇండియా నాయకులు మహాసభకు విచ్చేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు చైర్మన్‌గ్గా ఆహ్వాన సంఘం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైస్ చైర్మన్ గా మాజీ ఏఎంసి చైర్మన్ కడవకొల్లు నరసింహారావు, అవనిగడ్డ ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ జి ఉమామహేశ్వరరావు, అవనిగడ్డ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, అవనిగడ్డ బ్రాంచ్ యూనియన్ అధ్యక్షులు పి శ్రీనివాసరావు కన్వీనర్ గా, యూనియన్ జాయింట్ సెక్రెటరీ టి చంద్రపాల్ కో కన్వీనర్ గా ఏ ఎస ఎం ప్రసాద్ ట్రెజరర్ గా వైవి రమణమూర్తి, ఇతర కార్మిక సంఘాల నాయకులతో ఆహ్వాన సంఘం ఏర్పాటు చేశామని వివరించారు. రమేష్ బాబును కలసి మహాసభల కు ఆహ్వానించడంతోపాటు ఆహ్వాన కమిటీ చైర్మన్‌గా ఉండాల్సిందిగా కోరామన్నారు. ఇన్సూరెన్స్ రంగంలో జరుగుతున్న పరిణామాలను భీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు అనుమతించడం ఎల్ఐసి లో ప్రభుత్వ రంగ వాటాలు ఉపసంహరణ నిర్ణయం జీవిత బీమా జాతీయకరణ చట్టానికి సవరణలు వంటి కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలకు వ్యతిరేకంగా పోరాటాలకు కార్యాచరణను ఈ మహాసభల్లో నిర్ణయిస్తామని వివరించారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు జె సుధాకర్, జి కిషోర్, టి చంద్రపాల్, ఎల్ రాజశేఖర్ కే.వెంకటేశ్వర్లు, పి శ్రీనివాసరావు, ఏ ఎస్ ఎం ప్రసాద్, వి వి కే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

73వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

73వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు జిల్లావ్యాప్తంగా శనివారం ఘనంగా జరిగాయి. కలెక్టరేట్ : కలక్టరేట్ స్పందన మీటింగ్ హాలులో డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు అంబేద్కర్ చిత్ర పటానికి నివాళు లర్పించారు. ఏ ఓ శ్రీనివాసరావు,కలక్టరేట్ ఉద్యోగులు

కలెక్టరేట్ మీటింగ్ హాలులో

చల్లపల్లిలో మాట్లాడుతున్న కనకారావు

పాల్గొన్నారు. వైసీపీ పట్టణ కన్వీనర్ బండారు మల్లికార్జున రావు, తహశీల్దార్ మధుసూదనరావు, కటకం ప్రసాదు, గరిక ముక్కు చంద్రబాబు, బళ్ల గంగయ్య నివాళులర్పించారు. బంటుమిల్లి : స్థానిక సెయింట్ జాన్స్ పాఠశాలలో డైరక్టర్ సాబుజాన్ అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. డైరక్టర్ సాబూజాన్, ప్రధానోపాధ్యాయురాలు ఝున్సీ సాబు, ఉపాధ్యాయులు స్టీవెన్ విక్టరీ, సాంబయ్య పాల్గొన్నారు. ప్రియాంజిల్ ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీపీ విలివెల చిన్నబాబు, బంటుమిల్లి మండల కన్వీనర్ మలిశెట్టి రాజిబాబు, వైస్ ఎంపీపీ వడిమే చిన్నారి బాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలడుగు బాబురావు, తిరుమాని శ్రీనివాసరావు నివాళులర్పించారు. **అవనిగడ్డ** : వైసిపి కార్యాలయం వద్ద కడప కొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి నివాళులర్పించారు. **కలెక్టరేట్ :** అంబేద్కర్ విగ్రహానికి మాజీ మంత్రి ,టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర నివాళు లర్పించారు. మాజీ కొనకళ్ల నారాయణ రావు మాట్లాడారు. **చల్లపల్లి :** స్థానిక గుంటూరు బాపనయ్య భవనంలో శనివారం జరిగిన స్టడీ సర్కిల్‌లో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బందెల కనకారావు మాటాలడారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు ప్రతిజ్ఞ చేయించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలంనారాయణరావు మాట్లాడారు. సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా, యుటిఎఫ్ నాయకులు తాతారావు తదితరులు పాల్గొన్నారు. **పమిడిముక్కల** : మండలంలోని హనుమంతపురంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కలపాల రాంబాబు, ఎంపిపి కాసాని వేదసుప్రజ, వైస్ ఎంపిపి కొడమంచిలి మహేష్; పాతూరి చంద్రపాల్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు. పమిడిముక్కల ఆగినపర్రులో పతాకావిష్కరణలు జరిగాయి.

బంటుమిల్లి సెయింట్ జాన్స్‌లో

సిపిఎం అభిమాని ముసలయ్య మృతి

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

బాపులపాడు మండలం బండారుగూడెం గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతిపరుడు బేతాళ ముసలయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతికకాయంపై సిపిఎం మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండలం కార్యదర్శి అబ్దుల్ బారి, సీతారాంపురం శాఖ కార్యదర్శి మాదు భోగేశ్వరరావు, బండారుగూడెం వ్యవసాయ కార్మిక సంఘం మండలం కమిటీ సభ్యుడు బర్రె లెనిన్, టిడిపి నాయకులు కొండేటి నాగరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బండారు గూడెం గ్రామంలో పార్టీ తరపున ఎంతో ప్రజలకు సేవా చేశారని గ్రామస్తులు తెలిపారు.

నలుగురు బైక్ దొంగల అరెస్టు

ప్రజాశక్తి-గన్నవరం

బైక్ దొంగతనాలు చేస్తున్న నలుగురు యువకులను ఆత్కూరు పోలీసులు శనివారం అరెస్ట్ చేసి వారి వద్ద నాలుగు బైకులు 400 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. శనివారం సాయంత్రం ఆత్కూరు పోలీస్ స్టేషన్ లో డి.యస్.పి.విజయపాల్,జంక్షన్ సి.ఐ.నవీన్ నరసింహ మూర్తి, యస్.ఐ శేశుకుమార్ లు మీడియా సమావేశంలో నలుగురు ముద్దాయిలను మీడియా ముందు హాజరు పర్చారు.

వ్యాసెక్టమీ ఆపరేషన్ ఎంతో సులభం

డిఎంఅండ్‌హెచ్‌ఒ డాక్టర్ గీతాబాయి

కలక్టరేట్ (కృష్ణా) : కోత, కుట్టులేని వ్యాసెకటమీ ఆపరేషన్ ఎంతో సులభం ,ఆరోగ్యదాయమని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ గీత బాయి అన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో. శనివారం 'కోత, కుట్టులేని వ్యాసెక్టమీ ఎంతో సులభం ,ఆరోగ్యదాయం-ఆనందం ఆర్థికాభివృద్ధి సాదిద్దాం' అనే

నినాదంతో వ్యాసక్టపై అవగాహన, శస్త్ర చికిత్సల పక్షోత్సవాల వాల్‌పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈనెల 21 నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గీతాభాయి వివరించారు. కుటుంబ నియంత్రణలో మగవారిని భాగస్వాములను చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. వ్యాసక్టమి శస్త్ర చికిత్సలు, మగవారి బాధ్యత గురించి అవగాహన కల్పించటానికి ఈ కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుదర్శన్ బాబు డిపిఎమ్ఓ, జి. భారతి ఎఫ్. పి. సి, నోడల్ ఆఫీసర్ డాక్టర్ రత్నగిరి ఆర్. బి. ఎస్. కే నోడల్ ఆఫీసర్, ఆనంద్ ఎస్. ఓ, బి. రామారావు డి.ఎం.ఓ ,బి. సాంబిరెడ్డి, పుష్ప రాణి డిప్యూటీ డెమో బి. రాజేంద్ర కుమార్ మరియు మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

పేదల సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వం

పెదపారుపూడి : పేదల సంక్షేమాన్ని రాష్ట్రప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవటం లేదని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్ రాజా విమర్శించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నూతనంగా తలపెట్టిన 'ఇదేం కర్మ' కార్యక్రమంలో భాగంగా పామర్రు టౌన్ పాలశీతల కళ్యాణ మండపంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వ తీరును ప్రజల్లో మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి, ఐదు మండలాల టీడీపీ సీనియర్ నాయకులు, మండల,గ్రామ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగాన్ని అమలు చేయాలని కోరుతూ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని వర్ల కుమార్‌రాజా అందజేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి),చెరుకూరి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభం

మోపిదేవి : మండల పరిధిలోని కోసూరు వారి పాలెం గ్రామంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం పథకం నిధులు ఐదు లక్షల రూపాయలఅంచనాలతో రూపొందించిన ఎక్కటి వెంకట నరసమ్మ ఇంటి వద్ద నుండి అరజా నాగేశ్వరరావు ఇంటి వరకు 91 మీటర్ల పొడవు గల సిసి రోడ్డు నిర్మాణం పనులు శనివారం ప్రారంభించారు. ఈ నిర్మాణం పనులు మోపిదేవి మండల పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ బి శ్రీనివాస్, గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ చిలకలపూడి నరేంద్రల పర్యవేక్షణలో నిర్వహించారు. సిసి రోడ్డు పనుల ప్రారంభ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ కోసూరు అనూష, గ్రామ ఎంపీటీసీ సభ్యులు సనకా వెంకట రాజేష్ బాబు, గ్రామ ఉప సర్పంచ్ కో సూరు రాధాకృష్ణమూర్తి, గ్రామ ప్రముఖులు కోసూరు శివనాగమల్లేశ్వరరావు, బడే రామకష్ణారావు, బచ్చు దిలీప్ , ఎక్కటి వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను ప్రారంభిస్తునన సర్పంచ్ కోసూరు అనూష

సిఐటియు సెంట్రల్ సిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-విజయవాడ
విజయవాడ సెంట్రల్ సిటీ సిఐటియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కె దుర్గారావు, ఎంవి సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గవర్నర్‌పేట బాలోత్సవ్ భవన్‌లో సిఐటియు సెంట్రల్ సిటీ మహాసభ శుక్రవారం జరిగిన విషయం విదితమే. నూతన కమిటీ, చేసిన తీర్మానాలు, చర్చించిన అంశాలపై స్థానిక బాలోత్సవ్‌భవన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో నూతన కమిటీ సభ్యులతో కలిసి ప్రధాన కార్యదర్శి ఎంవి సుధాకర్ మాట్లాడారు. 15 మంది ఆఫీసు బేరర్స్, 21 మంది కమిటీ సభ్యులతో కూడిన 63 మంది కౌన్సిల్‌గా ఎన్నుకున్నట్లు చెప్పారు. నూతన కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా దుర్గారావు, ఎంవి సుధాకర్, కోశాధికారిగా వై సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా ఎం సీతారాములు, ఎం డేవిడ్, ఎంవి రమణ, బి గోవింద్, టి తిరుపతమ్మ, కార్యదర్శులుగా టి ప్రవీణ్, ఎం బాబూరావు, సిహెచ్ మురళీ, టి గజలక్ష్మి, ఎం హనుమంతరావు ఎన్నికయినట్లు సుధాకర్ తెలిపారు. సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని ఆయా రంగాల్లో పని చేస్తున్న లక్షా 50 వేల మంది ఉద్యోగ, కార్మికులకు సంబంధించిన సమస్యలపై మహాసభలో చర్చించి, వాటిపై పలు తీర్మానాలు చేశామన్నారు. ప్రధానంగా బిల్డింగ్ కార్మికుల పెండింగ్ క్లైమ్‌లు పరిష్కరించాలని, సంక్షేమ బోర్డు ద్వారా బిల్డింగ్ కార్మికులకు పథకాలు అమలు చేయాలని, ముఠా ఆటోలు, ఆటోలపై వేసే వేల రూపాయల జరిమానాలు ఆపాలని, భారాలు మోపే జిఓ

నెంబర్ 21 రద్దు చేయాలని, సిఎన్‌జ , సిలిండర్ల తనిఖీ కేంద్రం ఏర్పాటు చేయాలని తీర్మానించామన్నారు. 16 రంగాలకు చెందిన 160 మంది ప్రతినిధులు మహాసభలో పాల్గొని తమ రంగాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించారన్నారు.

నమూనాలు పరిశీలించి మాట్లాడుతున్న డివి కృష్ణ

విద్యార్థులు నమూనాలు తయారు చేయడం అభినందనీయం : డివి.కృష్ణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట జిల్లా పరిషత్ పాఠశాలలో శని వారం రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం, సాంఘిక శాస్త్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వివిధ పరికరాలతో వివిధ ప్రాజెక్ట్ నమూనాలను తయారు చేశారు. ఈ ప్రాజెక్టు నమూనాలను సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, సిపిఎం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన సతీసహగమనం, సోలార్ యంత్రాల ద్వారా కరెంటు తయారీ, కెమికల్ ఫ్యాక్టరీలలో నుండి కాలుష్యం వచ్చే విధానం, పంటల విధానం, భారతదేశం భౌగోళిక పరిస్థితి, భారతదేశంలో పర్వతాలు వంటి వివిధ అంశాలపై నమూనాలు తయారు చేశారు. ఈ సందర్భంగా డివి కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఇలా నమూనాలను తయారు చేయడం చాలా అభినందదాయకమని, ఇలా తయారు చేయడంతో తాను విద్యార్థులను చూసినట్లు కాకుండా శాస్త్రవేత్తలు చూసినట్లుగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ, ఉపాధ్యాయులు, సిపిఎం పార్టీ మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, కోటా కష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, దంతాల రాజేశ్వరి, కోట రవి, షేక్ మీరా సాహెబ్, షేక్ మీరా తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై రోజురోజుకూ పెరుగుతున్న వేధింపులు

ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు స్వరూపరాణి

ప్రజాశక్తి-విజయవాడ : ఆడపిల్లలు, మహిళలపై రోజు రోజుకు పెరుగుతున్న వేధింపులను నివారించడంలో చట్టాలు ఉపయోగపడటం లేదని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు కె స్వరూపరాణి అన్నారు. నవంబర్ 25 హింసా వ్యతిరేకదినోత్సవం సందర్భంగా ఐద్వా సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ విద్యా జూనియర్ కాలేజీలో మహిళలు, ఆడపిల్లలపై హింసపై సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా స్వరూపరాణి మాట్లా డుతూ ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందున్నారని అయినా ఆడపిల్లలపై రోజు రోజు కు వేధింపులు పెరుగుతున్నాయని అన్నారు. మహిళలకు రక్షణ చట్టాలు ఉన్నా వాటి అమలులో లోపాలు జరుగుతున్నాయని అన్నారు. ఇటీవల ఐక్యరాజ్య సమితి జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ భారతదేశంలో మహిళలపై లైంగిక దాడులు పెరిపోతున్నాయని, మన దేశంలో మహిళలకు రక్షణ కరువైందని ఆయన కంటతడి పెట్టుకున్నారంటే దేశంలో మహిళలకు ఉన్న భద్రత ఏపాటితో ఇట్టే తెలిసిపోతోందన్నారు. బాబాలు , స్వామీజీలు మహిళలపై నిత్యం అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ప్రవచనాల పేరుతో మహిళలను తక్కువ చేసి మాట్లాడుతున్నారని అన్నారు.యువత మంచి, చెడు తెలుసుకొని తమ లక్ష్యం దిశగా వెళ్ళాలని అన్నారు. విద్యలో బాలికలు రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఐద్వా సెంట్రల్ సిటీ కార్యదర్శి ఝాన్సీ, నాయకులు దేవికుమారి, అమ్ములు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమానికి కృషి

- కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు

కురియన్ విగ్రహానికి పూలమాల వేస్తున్న చలసాని ఆంజనేయులు, తదితరులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్వేత విప్లవ పితామహుడు డాక్టర్ వర్గీస్ కురియన్ ఆశయం మేరకే పాడి రైతుల సంక్షేమం కోసం కృషిచేస్తున్నట్లు కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. కురియన్ 101వ జయంతి వేడుకలను శనివారం కృష్ణా మిల్క్ యూనియన్ ఫ్యాక్టరీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి ఆవరణలో గల కురియన్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ కురియన్ ఆదర్శ సూత్రాలను తుచా తప్పకుండా పాటిస్తున్న సహకార సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ అని తెలిపారు. దేశంలోనే అత్యధిక పాల సేకరణ ధర చెల్లించటమే కాకుండా పాడి రైతుల సర్వతోముఖాభివద్ధికి ఎనలేని కషి చేస్తుందని తెలిపారు. కురియన్ నిర్దేశాలకు అనుగుణముగా వినియోగదారుడి దగ్గర తీసుకున్న ప్రతి రూపాయిలో నేరుగా 80 శాతం పైబడి తిరిగి రైతులకు చెల్లిస్తున్న ఏకైక సహకార సంస్థ కృష్ణా మిల్క్ యూనియన్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు ఎర్నేని సీతాదేవి , దాసరి బాలవర్ధనరావు, అర్జా వెంకట నగేష్ , చలసాని చక్రపాణి , వేమూరి సాయి వెంకట రమణ, తిరుమల స్వర్ణకుమారి, పి. కొండలరావు, పి.వి.అర్.వి ప్రసాద్, డి. మహేష్‌బాబు, నెలకుదిటి నాగేశ్వరరావు, ట్రస్ట్ సభ్యులు పిన్నమనేని లక్ష్మీప్రసాద్, పి.సత్యనారాయణ, సమితి అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు సంబంధించిన అనేక సమస్యలు పెండింగులో ఉన్నాయని, వాటిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేయాలని ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ పశ్చిమ కృష్ణ జిల్లా అధ్యక్షుడు ఏ విద్యాసాగర్ కోరారు. పట్టణంలో ఎన్జీవో హోమ్ లో శనివారం జగ్గయ్యపేట నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఏ విద్యాసాగర్ విచ్చేసి మాట్లాడారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా బి వెంకట్రావు, కార్యదర్శిగా టి బాబూరావు, కోశాధికారిగా కె సంక్రాంతి, సహాధ్యక్షుడిగా యం విజయవర్ధన్, ఉపాధ్యక్షులుగా వి శివ కోటేశ్వరరావు, ఏ కుమార్, వై వనజాక్షి, సంయుక్త కార్యదర్శులుగా వి అనిత, జోగి కటక్షం, ఎ సాంబిరెడ్డి, మహిళ సంయుక్త కార్యదర్శిగా బి ఉషారాణి ఎన్నికయ్యారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

మట్టి అక్రమ తవ్వకాలపై ఎంఎల్‌ఎ ఆగ్రహం

ప్రజాశక్తి-ఎ.కొండూరు
ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరు మండలంలో మట్టిమాఫియా రోజురోజుకీ పేట్రేగిపో తుందని తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఏ కొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే రక్షణ నిధి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మండలంలో విఆర్వోలు తమ ఇష్టానుసారంగా అక్రమ మట్టి మాఫియా కు తిలోదకాలు ఇస్తున్నారని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లుకు ఆదేశాలు జారీ చేశారు. గతంలో వీఆర్ఏలుగా పని చేసి ఇప్పుడు వీఆర్వోలుగా పదోన్నతి పొందిన కొందరు వీఆర్వోలు తమ ఇష్టానుసారంగా మట్టితోలకాల విషయంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తు రాత్రి సమయాల్లో మట్టి తోలకాలను ప్రోత్సహిస్తున్నారన్నారు. గొల్లమందల వీఆర్వో తిరుపతిరావు ప్రజాప్రతినిధులు, అధికారుల మాటలను బేఖాతర్ చేసి ప్రభుత్వ భూములు నుండి మట్టి తోలిస్తున్నారని, అతనిపై శాఖాపరమైన చర్యలక కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు. అలానే ఎంఈఓ ఎం రాజశేఖర్ విధులకు తరచుగా గైర్హాజరు అవుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, విధుల నిర్వహణ పట్ల అంకిత భావంతో పనిచేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భూక్య గనియ, మాజీ జెడ్పిటిసి పిఎసిఎస్ అధ్యక్షుడు పాలెం ఆంజనేయులు, సర్పంచులు వేంపాటి రజిని, కంభంపాడు సర్పంచ్ కోట పుల్లమ్మ పుల్లారావు, తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో పివీఎస్ నాగేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి-నందిగామ : పట్టణంలోని 4వ వార్డులో గడపగడపకు- మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ రాష్ట్రంలో పారదర్శక, విలువలు, విశ్వసనీయతతో కూడిన పాలన సాగుతోందన్నారు. గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్క హామీని అమలు చేయలేదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ డాక్టర్ జయరాం, కౌన్సిలర్ మారం అమరయ్య, చల్లా బ్రహ్మాం ,పరిసే మల్లి, షేక్ ఖాలిక్, మండవ పిచ్చయ్య పాల్గొన్నారు

కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి : సిఐటియు

ప్రజాశక్తి-కంచికచర్ల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యన్‌సిహెచ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సిఐటియు కంచికచర్ల మండల మహాసభ స్థానిక ఎన్జీవో హోంలో శనివారం జరిగింది. సిఐటియు నాయకులు సయ్యద్ ఖాశిం, సిహెచ్ పుల్లమ్మ అధ్యక్ష వర్గంగా ప్రవహరించారు. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చి కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు మార్చుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రం అడుగుజాడల్లో పనిచేస్తుందన్నారు. కనీస వేతనాలు, పియఫ్,ఈయస్‌ఐ సౌకర్యాలు కల్పించటం లేదన్నారు. కనీస వేతనాలు అమలు చేయటంతో పాటు, కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించేందుకు డిసెంబర్ 15, 16 తేదీల్లో విజయవాడ లో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ కమల, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, డివైయఫ్ఐ జిల్లా కార్యదర్శి యన్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మహాసభల ప్రారంభానికి ముందు సిఐటియు జెండా ను యూనియన్ నాయకులు సయ్యద్ ఖాశిం ఆవిష్కరించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సిఐటియు కంచికచర్ల మండల అధ్యక్షురాలిగా సీహెచ్ పుల్లమ్మ, ప్రధాన కార్యదర్శి గా బెజ్జం భూషణం

మాట్లాడుతున్న ఎన్‌సిహెచ్ శ్రీనివాస్

ఎన్నికయ్యారు.కోశాధికారిగా రోజ్ మేరీ, ఉపాధ్యక్షులుగా సయ్యద్ ఖాశిం, కె రాంబాబు, ఆర్ సాంబశివరావు, టి వెంకటరత్నం, డి విజయలక్ష్మి, సహాయ కార్యదర్శి గా షేక్ హనీఫ్, వీరయ్య, అమర్లపూడి ఆశీర్వాదం, వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు
5
ఆదివారం 27 నవంబర్ 2022

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలి

పెదపారుపూడి : నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా వైఎస్సార్-జగనన్నకాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని జిల్లా కో ఆపరేటివ్ అధికారి, పెదపారుపూడి మండల ప్రత్యేకాధికారి వి.వి ఫణికుమార్ కోరారు. హౌసింగ్ డే సందర్భంగా శనివారం మండల అధికారులతో మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఫణికుమార్ మాట్లాడారు. లబ్ధిదారులు పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా

ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఫణికుమార్

చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైన అప్రోచ్ రోడ్లు, పైప్ లైన్ నిర్మాణం, కరెంట్ వంటి సదుపాయాలు కల్పించాల్సిందిగా కోరారు. పెదపారుపూడి , గురివిందగుంట లేఔట్లను ఆయన పరిశీలించారు. హౌసింగ్ యాప్‌లో వివరాలు నమోదు చేసేలా అధికారులు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి, తహశీల్దార్ వి.నాగభూషణం, ఈ ఓ పి ఆర్ డి ఎం నాగిరెడ్డి, పి ఆర్ ఏ ఈ రంగారావు, హౌసింగ్ ఏఈ మల్లికార్జునరావు, ఏపిఎం వసంతరావు, విద్యుత్ ఏఈ వర కుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రి క్షమాపణ చెప్పాలి

చల్లపల్లి : చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి పట్ల అగౌరవ కరంగా. అమర్యాదగా మాట్లాడిన ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు వైఖరిని నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, దళిత నేతలు మాట్లాడారు. 24 గంటల్లోగా సింహాద్రి రమేష్‌బాబు క్షమాపణ చెప్పకుంటే ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జిల్లా పార్టీ ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, ఎంపీపీ కోట విజయ రాధిక, మచిలీపట్నం పార్లమెంట్ తెలుగు మహిళ అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, నాయకులు జన్ను నాంచారయ్య, టిడిపి నాయకులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

ఉయ్యూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల ఇళ్ల కాలనీల్లో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని ఉయ్యూరు నగరపంచాయతీ కమిషనర్ పి.వెంకటేశ్వరరావు అన్నారు. పట్టణ పరిధి నాగన్నగూడెం పేదల నివేశన స్థలాల లేఅవుట్‌ను శనివారం సందర్శించి లబ్ధిదారులు, సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించి త్వరిత గతిన పూర్తిచేయాలన్నారు. టీపీవో బాలాజీ, ఏఈ రాజేశ్, వార్డు సచివా లయ టౌన్ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

కార్యదర్శిగా తాహెరున్నీసా

పెడన : టిడిపి మహిళా విభాగం పెడన నియోజకవర్గం కార్యనిర్వాహక కార్యదర్శిగా తాహెరున్నీసా నియమితులయ్యారు. ఈ మేరకు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కాగిత కష్ణ ప్రసాద్ శనివారం నాడు ఆమెకు ఎస్వీ పల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో నియామకపు పత్రాన్ని అందించారు. పెడన మండలం ఎస్వీపల్లి గ్రామానికి చెందిన తాహెరున్నీసా తండ్రి గతంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యునిగా పనిచేశారు. ఆయన ఎన్టీ రామారావుకు వీరాభిమానిగా ఉండేవారు. ఆయనను కూడా ఎన్టీ రామారావుగానే స్థానిక ప్రజలు పిలిచేవారు. ఆయన కుమార్తె తాహెరున్నీసా ప్రస్తుతం టిడిపిలో పదవి పొందారు. ఇకపై తాను పార్టీలో క్రియాశీలకంగా పని చేసి పార్టీ అభివద్ధికి కషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

బీడు పొలాలను చూపుతున్న జనసేన నాయకులు

'నష్టపరిహారం ఇవ్వకపోతే దీక్షలు'

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండలంలోని దిగువ ప్రాంతంలో స్వచ్ఛందంగా క్రాప్ హాలిడే ప్రకటించిన 17వ నెంబర్ కాల్వ క్రింద రైతులకు 15 రోజుల్లోపు రాష్ట్రప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించాలనీ, లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో నిరవధిక దీక్షలకు దిగుతామని జనసేన నేతలు హెచ్చరించారు. ఈస్ట్ ఛానల్ 15, 16, 17, 18 కాలువల క్రింద ఉప్పు నీటి ముంపునకు గురై బీడు మారిన పంట పొలాలను శనివారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా జనసేన నేతలు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా వేసిన పంట ముంపునకు గురై సుమారు 4 వేల ఎకరాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ సంవత్సరం పంట వేసే పరిస్థితి లేక సాగు పొలాలు బీడులుగా మారాయని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యవసాయం మీదే ఆధారపడి జీవించే ఈ సన్న, చిన్న కారు రైతుల జీవనాధారం కోల్పోయి వలస వెళ్లాల్సిన పరిస్థితి ఎదురవుతోందన్నారు. స్వచ్ఛందంగా రైతులు క్రాఫ్ హాలిడేను రైతులు ప్రకటించారన్నారు. ఈ విషయాన్ని రాష్ట్రప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని బాధిత రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కొంతమంది వైసీపీ నాయకులు రాజకీయంగా లబ్ధి పొందేందుకే కోడూరు మండలంలో సుభిక్షంగా పంటలు పండాయని రైతులు సంతృప్తిగా ఉన్నారని ప్రకటనలు చేస్తున్నారన్నారు. దిగువ ప్రాంత రైతుల సమస్యలు పట్టించుకోకుండా ఇలాంటి అసత్యపు ప్రకటనలు చేయటం సిగ్గుచేటని పేర్కొన్నారు. అవనిగడ్డ శాసనసభ్యులు గడపగడపకు సమస్యలు తెలుసుకునే క్రమంలో ఈ సమస్యను కూడా ప్రధానంగా పరిగణంలో తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గుడివాక శేషుబాబు, మర్రె గంగయ్య, ఉల్లి శేషగిరి, బడే వెంకటేశ్వరావు, జరుగు నారాయణ, పలువురు రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలి : వామపక్షాలు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)

ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చి విభజన హామీలను అమలు చేయాలని సిపిఎం నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. శనివారం జ్యోతిబా పూలే విజ్ఞాన కేంద్రంలో వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలనీ, రాజధాని నిర్మాణం చేపట్టాలనీ, విభజన హామీలు అమలు చేయాలని కోరుతూ రౌండ్ టేబుల్

మాట్లాడుతున్న సిలార్

సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ డిప్యూటీ ఎమ్మార్వో ఎండి సిలార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని, పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ మచిలీపట్నం కార్యదర్శి లింగం ఫిలిప్ మాట్లాడుతూ తిరుపతిలో వెంకన్న సాక్షిగా ప్రత్యేక హోదా ఇస్తామన్న హామీని కేంద్రం అమలు చేయలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయటం, అమ్మేస్తుండటం దారుణమని ఖండించారు. విభజన హామీల అమలు కోసం కేంద్రంపై పోరాటాలకు సిపిఎం, సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు కొడాలి శర్మ, ఎల్ఐసి రిటైర్డ్ యూనియన్ నాయకులు ఎస్.ధనంజరావు, సిఐటియు కృష్ణాజిల్లా కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి వి.జ్యోతి, బిల్డింగ్ వర్కర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి గోపాలరావు, సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్ జయరావు, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు ఎండి యూనస్, ఐద్వా మచిలీపట్నం నగర కార్యదర్శి కే సుజాత, చాందిని తదితరులు పాల్గొన్నారు.

బసవరాజ్యం ట్రస్టు సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-ఉయ్యూరు

వడ్డే బసవరాజ్యం చారిటబుల్ ట్రస్టు ద్వారా వడ్డే సాయిశోభన్ చేస్తున్న సేవలు అభినందనీయమని టీడీపీ నాయకులు వీరంకి గురుమూర్తి, వర్ల కుమారరాజా కొనియాడారు. బసవరాజ్యం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇద్దరికి తోపుడు బండ్లు, ఒకరికి బడ్డీ స్వయం ఉపాధి నిమిత్తం శనివారం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు సతీమణి బసబరాజ్యం స్మారక చారిటబుల్ ట్రస్టు ఏర్పాటుచేసి తోచిన విధంగా అవసరమైన వారికి ఆర్థిక సాయం, ఉపాధికి బండ్లు, బడ్డీలు అందజేయడం అభినందనీయమన్నారు. చిరు వ్యాపారులకు తోచిన విధంగా సాయం చేయడం ద్వారా వారి కుటుంబ పోషణకు తోడ్పడం సంతోషంగా ఉందని సాయి శోభన్ అన్నారు. చిరుమామిళ్ల మోహన్మంజు, అంజిరెడ్డి, మురళీ, సలీమ్, సాంబిరెడ్డి, షరీఫ్ తదితరులు పాల్గొని సాయిశోభన్‌ను అభినందించారు.

రేపటి నుంచి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి ఉత్సవాలు

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి మార్గశిర షష్టి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు చల్లపల్లి స్టేట్ దేవాలయాల సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. సోమవారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని పెండ్లి

మాట్లాడుతున్న సహాయ కమిషనర్ సూర్యచక్రధరరావు

కుమారునిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. మంగళవారం ఉదయం 11 గంటలకు స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం, రాత్రి 7 గంటలకు మయూర వాహనంపై గ్రామోత్సవం జరుగుతుందన్నారు. బుధవారం ఉదయం 6 గంటలకుప్రాతః కాలా అర్చన, గోపూజ పంచామృత స్నపనన, వసంతోత్సవం, ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి, 11 గంటలకు శ్రీ స్వామివారికి శేష వాహనంపై గ్రామోత్సవం, రాత్రి 7 గంటలకు ద్వాదశ ప్రదక్షణలు, ఎనిమిది గంటలకు శ్రీ స్వామివారికి పుష్పశయ్యాలం కృత పర్యంక సేవ నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేస్తారని సహాయ కమిషనర్ తెలిపారు. షష్ఠి కళ్యాణ మహొూత్సవం సందర్భంగా మూడు రోజులు శ్రీ స్వామివారికి నిర్వహించే ఆర్జిత సేవలు తాత్కాలికంగా నిలిపివేస్తామని వివరించారు. ఈ సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకులు బుద్దు పవన్ కుమార్ శర్మ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఫల, పుష్ప ప్రదర్శన

ప్రజాశక్తి-బంటుమిల్లి

బంటుమిల్లి మండలంలోని కొమ్మారెడ్డి పాఠశాలలో ఫ్రూట్స్ అండ్ వెజిటేబుల్స్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఎల్‌కెజి, యుకెజి విద్యార్థులు బాగా సందడి చేశారు. విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల తినే పండ్లను, రంగు రంగుల కూరగాయలు, పండ్లు, ఇతర ఆహార పదార్థాల నమూనాలను తయారుచేశారు. వాటి ఉపయోగాలను తెలియజేసే చార్టులను కూడా ఎంచక్కా తయారుచేసి ప్రదర్శించారు. సుమారు 150కి పైగా విద్యార్థులు పండ్లు, కూరగాయల ఆకృతులను తయారుచేశారు. వివిధ రకాల ఆకృతులను తయారుచేసి ప్రదర్శించారు. కూగాయలు,

వాటిని తింటే ఒనకూరే ప్రయోజనాలు, ఏయే విటమిన్లు మన ఆరోగ్యానికి అందుతాయి, ఆరోగ్యానికి ఎలా సహకరిస్తాయి వంటి పలు అంశాల గురించి ముద్దు ముద్దు మాటలతో చిన్నారులు అత్యంత హృద్యంగా వివరించే ప్రయత్నం చేశారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల సహకారంతో ఈ ప్రదర్శన ఆద్యంతం ఆనందోత్సాహాల మధ్య సాగింది. ఆరోగ్యమే మహాభాగ్యం, కందకు లేని దురద కత్తిపీటకెందుకు, అన్నీ వేసి చూడు నన్నేసి చూడు, సొరకాయ కోతలు కోయకు వంటి సామెతలను కూడా ప్రదర్శించారు. ఆద్యంతం కార్యక్రమం ఎంతో ఆహ్లాదకరంగా ఉత్సాహంగా సాగింది. ముద్దొచ్చే మాటలతో చిన్న పిల్లల హావభావాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమాన్ని ఎంతో చక్కగా నిర్వహించిన ప్రైమరీ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను తల్లిదండ్రులు, స్కూల్ డైరక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ అభినందించారు.

‘భారత రాజ్యాంగం - ఒక విశ్లేషణ’ పుస్తకం పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : భారత రాజ్యంగ దినోత్సవం సందర్భంగా ఎస్‌ఆర్‌ఆర్ అండ్ సివిఆర్ డిగ్రీ కళాశాలలో ‘భారత రాజ్యంగం ఒక విశ్లేషణ’ అన్న పుస్తకాన్ని విద్యార్థులందరికీ రాజ్యంగ అవగాహనా వేదిక తరుపున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాండిచ్చేరి యూనివర్సిటీ ప్రొఫెసర్ పి.మూర్తి, కళాశాల ప్రిన్సిపల్ కె.భాగ్య లక్ష్మి, నాయకులు మట్టా రాజేష్, లెక్చరర్ డి.బాలసుబ్రహ్మణ్యం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా జెసిగా డాక్టర్ అపరాజిత సింగ్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : కష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్‌గా డాక్టర్ అపరజిత సింగ్ సీన్‌సీన్ వార్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ మహేష్ కుమార్ రావిరాలను పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ అదనపు కమిషనర్‌గా నియమించారు. 2019 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన అపరాజిత సింగ్ ప్రస్తుతం ల్యాండ్ కమిషనర్ పరిపాలన విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు.

ప్రతి మండలానికి ప్రత్యేక అధికారి నిమాయకం : కలెక్టర్

ప్రజాశక్తి - విజవయాడ : జిల్లాలో జరుగుతున్న అభివద్ధి పనులను పర్యవేక్షించి త్వరగా పూర్తిచేసే విధంగా జిల్లాస్థాయి అధికారులను మండల ప్రత్యేకాధికారులుగా నియమించామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు తెలిపారు. మండలం పేరు, ప్రత్యేకాధికారి వివరాలిలా ఉన్నాయి. ఏ కొండూరు-మార్కెఫెడ్ జిల్లా మేనేజర్ నాగమల్లిక, చందర్లపాడు-మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్వీ.విశాలాక్ష్మి, జి. కొండూరు-జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సిహెచ్.లక్ష్మీ దుర్గ, గంపలగూడెం-గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ బి.నాగరాజు, ఇబ్రహీంపట్నం-డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ డా. పీవి రమేష్ కుమార్, జగ్గయ్యపేట-డిస్ట్రిక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్ పి. బాలాజీ కుమార్, కంచికచర్ల-డిస్ట్రిక్ట్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి ఉమాదేవి, మైలవరం-కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ సూర్యనారాయణ, నందిగామ-డిజేబుల్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్ కుమార్, పెనుగంచిప్రోలు-డిస్ట్రిక్ట్ సెరికల్చర్ ఆఫీసర్ ఎన్ సత్యనారాయణ, రెడ్డిగూడెం-డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.రుక్మాంగదయ్య.. తిరువూరు-డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై మేనేజర్ శివరామమూర్తి, వత్సవాయి-డిస్ట్రిక్ట్ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ యు.శ్రీనివాసరావు, వీరులపాడు-ఎపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ పీఎం సుభాని, విస్సన్నపేట-డిస్ట్రిక్ట్ ఫిషరీస్ ఆఫీసర్ ఏ నాగరాజు, విజయవాడరూరల్-డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ ఎం.విజయభారతి.

ఎందరో మహనీయుల ప్రాణత్యాగంతోనే స్వేచ్ఛా వాయువులు

కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

భట్ల పెనుమర్రులో 100 అడుగుల జెండా స్థూపంపై జాతీయ జెండా ఆవిష్కరించిన కలెక్టర్

ప్రజాశక్తి - మొవ్వ : ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాలతో నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీల్చుకోగలుగుతున్నామనికృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష అన్నారు. మొవ్వ మండలం భట్ల పెనుమర్రు గ్రామంలో శనివారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యాన 73వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాల, జిల్లా ఎస్పీలతో కలిసి భట్ల పెనుమర్రు గ్రామంలో నూతనంగా 100 అడుగుల జెండాస్తూపంపై ఏర్పాటు చేసి జాతీయ పతాకాన్ని కలెక్టర్ బాషా ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో పింగళి వెంకయ్య స్మారక భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత మనల్ని మనం పరిపాలించుకునే అవకాశం కలిగిందని అన్నారు. ఎన్నో భాషలు, మతాలు, విభిన్న సంస్కృతులు కలిగిన ఇంత పెద్ద దేశంలో ప్రజలను పరిపాలించడానికి 1947 ఆగస్టు 29న రాజ్యాంగ సభ ఏర్పాటు చేసుకుని, రాజ్యాంగ రచన సంఘానికి అంబేద్కర్ అధ్యక్షతన ప్రపంచంలో 60 దేశాల రాజ్యాంగాలు చదివి, వాటిలో మంచి విషయాలను గ్రహించి, అప్పటి మనదేశ పరిస్థితులకు అనుగుణంగా 395 ఆర్టికల్స్‌తో రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకుని 1949 నవంబర్ 26న ఆమోదించుకున్నామని గుర్తుచేశారు. ఇప్పటివరకు మన రాజ్యాంగానికి కేవలం 105 సవరణలు మాత్రమే చేసుకుని ప్రపంచ దేశాల్లో రెండో అతిపెద్ద రాజ్యాంగంగా గుర్తింపు తెచ్చుకున్నామన్నారు. ఏ అధికారి ఏ ఆదేశాలు జారీ చేసినా రాజ్యాంగానికి లోబడే చేస్తారన్నారు. దేశంలో పేదరిక నిర్మూలనకు విద్య సౌకర్యాలు పెంపొందించేందుకు ప్రభుత్వాలు కషి చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు వినియోగించుకుని బాగా చదివి వద్ధిలోకి రావాలని విద్యార్థులకు సూచించారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్యను స్మరించుకుంటూ ఆయన స్వగ్రామంలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించేందుకు 100 అడుగుల జండా స్థూపం ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు 73వ రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇదేరోజున జాతీయ న్యాయ దినోత్సవం కూడా జరుపుకుంటున్నందున న్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఎస్పీ పి. జాషువా మాట్లాడుతూ పింగళి వెంకయ్య జాతీయ వాదులకు స్ఫూర్తిదాయకమన్నారు. జాతీయ జెండా, జాతీయ గీతం జాతీయ భావోద్వేగం కలిగిస్తాయన్నారు. పిల్లలకు బాల్యం నుండి దేశభక్తి పెంపొందిం చాలని తల్లిదండ్రులకు సూచించారు. తొలుత ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పీఠిక సామూహిక పఠనం గావించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు దేశభక్తి గేయాలు ఆలపించారు. నత్యరూపకాలు ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ విద్యార్థులను అభినందించి వారికి నోటుపుస్తకాలు, పెన్నులు అందజేశారు. మొవ్వ ఎంపీపీ కొండేటి ఇందిరా, వైస్ ఎంపీపీ చలసాని వెంకటరత్నం, జడ్పిటీసీ ఆర్ పార్వతి, సర్పంచ్ మట్ట ఇందిరా, డీఈవో తహెరా సుల్తానా, ఆర్డీవో విజయ్ కుమార్, డిటిడబ్ల్యువో ధూర్జిటి, డీఎస్పీ సత్యానంద్, తహశీల్దారు వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో సుధా ప్రవీణ్‌పాల్గొన్నారు.

‘ఠాగూర్’లో రాజ్యాంగ దినోత్సవం

విజయవాడ : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మహెూన్నత ఆశయంతో రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్‌ను స్మరించుకుంటూ , ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి కష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రేడ్ -2 గ్రంధాలయ అధికారి ఎ.రామచంద్రుడు గారు పాఠకులతో, సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో కష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి వేముల పల్లి రవి, బి.విజయ కుమార్, గ్రేడ్ 3 డి.రమేష్, రాంబాబు పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల

గుడివాడ : స్థానిక గౌరీశంకరపురంలోని బి.ఆర్.అంబేద్కర్ మెమోరియల్ భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికీ ఎంఆర్‌పిఎస్ నాయకులు కంచర్ల సుధకార్, సంఘం ప్రధాన కార్యదర్శి బొడ్డు విల్సన్‌బాబు సభ్యులు మెండా కిరణ్‌కుమార్, బెజం సువర్ణరాజు, మొండు జోజిబాబు, కారే సర్వేశ్వరరావు, దోనే కోటిబాబు నివాళు లర్పించారు. స్థానిక కోతిబొమ్మ సెంటర్‌లోని విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు నివాళ్ళు అర్పించారు. స్థానిక శరత్ థియేటర్‌లోని వైసిపి కార్యాలయంలో జిల్లా కార్యదర్శి వెంపటి సైమన్, తుల్లిమిల్లి యేసయ్య, జాన్ విక్టర్, మామిళ్ళ ఎలీషా, రేమల్లి నీలాకాంత్(పసి), అంజనేయప్రసాద్,శేఖర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

10కిలోల గంజాయి స్వాధీనం

గుడివాడ : యువత చెడు మార్గాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్‌పి జాషువా ఆదేశాల మేరకు గంజాయి, నిషేధిత పొగాకు ఉత్పత్తుల పై పలు అవగాహన సదస్సులు పెట్టినా యువతలో మార్పు రాకపోవడం భాదకరమని గుడివాడ డివిజనల్ పోలీసు అధికారి ఎన్.సత్యానందం అన్నారు. శనివారం స్థానిక 2టౌన్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది డివిజనల్ 6 గంజాయిల కేసులు నమోదు చేసి సుమార్ 20 మంది వరకు అరెస్టులు చేశారన్నారు. స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో 10 కేజీల అక్రమంగా గంజాయితో ఉన్న తుపాకుల నాగరాజు, వెంకటేశ్వరరావు, నాయక్, ప్రభుకుమార్‌ల వద్ద నుండి ఒక బైక్, మూడు సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకున్నామన్నారు. ఎవరైనా గంజాయి అమ్మినా, వినియోగించినా, అక్రమ రవాణా చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో 2టౌన్ సిఐ తులసీధర్, ఎస్‌ఐలు మురళీకృష్ణ, పి.నాగరాజు, ఎఎస్‌ఐ ప్రకాష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

వెంటనే ‘గ్రీన్‌టెక్’ను తరలించాలి

తల్లిదండ్రులను, గ్రామస్తులను కలుపుకుని భారీ ర్యాలీ, ధర్నా, రాస్తారోకో నిర్వహించి గ్రామ సచివాలయాన్ని ముట్టడించామని తెలిపారు. స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను సైతం ఈ ఫ్యాక్టరీని తొలగించాలని అనడం హర్షణీయమని, అయితే దానిని నెరవేర్చాల్సిన బాధ్యత ఆయనపైనే ఉందని అన్నారు. ఒకపక్క మరో ఆరు నెలల్లో ఫ్యాక్టరీని తొలగిస్తామని చెబుతున్న యాజమాన్యం...మరోపక్క ఫ్యాక్టరీలో కొన్ని మార్పులు చేస్తున్నామని చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. తక్షణమే ఫ్యాక్టరీని తొలగించాలని, ఒకవేళ 6 నెలలు సమయం కావాల్సివస్తే వెంటనే ఉత్పత్తిని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే వాయు కాలుష్యాన్ని నివారించలేమని, ప్రజలు అనారోగ్యం పాలవుతారని పేర్కొన్నారు. ఫ్యాక్టరీ సమీపంలోని పొలాల్లో పనిచేసే వ్యవసాయ కూలీలు కూడా వాంతులు, తల తిరగడం, కళ్లు తిరిగిపడిపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఫ్యాక్టరీ చుట్టుపక్కన గల బోర్లలోని మంచినీళ్లు పాడవుతున్నాయన్నారు. అందువల్ల గ్రామస్తులందరికీ మంచినీరు అందించాలని కోరారు. ప్రభుత్వం మీనమేషాలు లెక్కించకుండా వెంటనే ఫ్యాక్టరీని తొలగించాలని డిమాండ్ చేశారు. తాము పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమల అభివద్ధికి వ్యతిరేకంకాదని, కాలుష్యం లేని, ఉపాధి కల్పించే పరిశ్రమలకు తాము అనుకూలమని అన్నారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఇటీవల ‘గ్రీన్‌టెక్’ కాలుష్యం కారణంగా అనారోగ్యానికి గురైన విద్యార్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ, ఉపాధ్యాయులను ఫ్యాక్టరీ నుండి వెలువడుతున్న కాలుష్యం ప్రభావం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మురళీమోహన్, సిపిఎం మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, నాయకులు కోట కష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, దంతాల రాజేశ్వరి, షేక్ మీరా సాహెబ్, షేక్ మీరా తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యావిధానం పేరుతో విద్యార్థుల జీవితాలతో చలగాటం

కళాశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక తహశీల్దారు కార్యాలయ ఆవరణలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన విద్యా విధానం పేరుతో విద్యారంగాన్ని పూర్తిగా దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. పాఠశాల స్థాయిలో మూడు, నాలుగు, ఐదు తరగతులను హైస్కూల్‌లో విలీనం చేయడం సరికాదన్నారు. దీనిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించి పేద విద్యార్థులకు విద్యనందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇంటర్, డిగ్రీ, ఉన్నత విద్య చదివే విద్యార్థులకు ప్రభుత్వం స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నెంబర్ 77ను తక్షణమే రద్దుచేసి అర్హులైన పీజీ విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన పథకాలు వర్తింపచేయాలని కోరారు. నిరంతరం విద్యార్థి హక్కుల కోసం, వారి సమస్యలు కోసం ఎస్‌ఎఫ్‌ఐ చేస్తున్న పోరాటాల్లో విద్యార్థులు భాగస్వాములై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న కానిస్టేబుల్, ఉపాధ్యాయ పోస్టులతోపాటు వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులనూ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జాబ్‌క్యాలెండర్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతోందన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పిన ప్రభుత్వం...అధికారంలో ఉన్న గత మూడేన్నరేళ్లలో ఖాళీగా ఉన్న పోస్టులు ఎందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి ఏ.అశోక్ మాట్లాడుతూ సకాలంలో విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు, యూనిఫారం అందించాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వి.నాగరాజు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, కెవిపిఎస్ జిల్లా నాయకులు జ్ఞానరత్నం, కుమార్ కోచింగ్ సెంటర్ అధినేత కుమార్, ఎస్‌ఎఫ్‌ఐ విసన్నపేట మండల కార్యదర్శి ఎం.సునీల్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.కుమార్ నాయక్, జి.కొండూరు మండల కార్యదర్శి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

పరిపూర్ణమైన విద్యకు మార్కులు ప్రామాణికం కాదు

ఉత్సాహాన్ని కొనసాగించి ఉజ్వల భవిష్యత్తు సొంతం చేసుకోవాలన్నారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను స్వీకరించి, వాటిని అధికమించేందుకు సిద్ధం కావాలన్నారు. స్వార్థ ప్రయోజనాల గురించి ఏనాడూ ఆలోచించని ముఖ్యమంత్రి విద్యార్థుల కోసం విభిన్న పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలని, ప్రపంచ పోటీని తట్టుకునేలా ప్రతి విద్యార్థీ తయారు కావాలన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు, మాతభూమికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. సాంకేతిక విద్యాశాఖ సంచాలకురాలు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ తగిన ప్రోత్సాహం అందిస్తే విద్యార్థులు తమదైన శైలిలో రాణిస్తారన్న విషయం ఈ టెక్ ఫెస్ట్ నిరూపించిందన్నారు. ఈకార్యక్రమంలో ఎపి ఇన్నోవేషన్ సొసైటీ సిఇఓ అనిల్ కుమార్, సాంకేతిక విద్యాశాఖ సంయిక్త సంచాలకులు పద్మారావు కార్యదర్శి విజయ భాస్కర్, సత్యనారాయణ మూర్తి, ఎ.నిర్మల్ కుమార్ ప్రియ తదితరులు పాల్గొన్నారు. టెక్‌ఫెస్ట్ లోగో రూపకల్పనలో దాదాపు 90 మంది పాలిటెక్నిక్‌లు పాల్గొనగా, గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ విద్యర్థులు ఉత్తమమైన లోగో రూపొందించి రూ.5 వేల నగదు బహుమతి పొందారు.

పాలీటెక్ ఫెస్ట్‌లో విజేతలు

253 ప్రాజెక్టుల్లో లక్ష రూపాయల రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి అనకాపల్లి జిల్లా చోడవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ బందం రూపొందించిన “స్మార్ట్ స్టిక్ ఫర్ విజువల్లీ ఛాలెంజ్డ్’కు దక్కింది. రూ.50 వేల రెండో బహుమతి ఒంగోలు జిల్లా వల్లూరు కష్ట సాయి పాలిటెక్నిక్ బందం తయారు చేసిన ఆటోమొబైల్ క్రాష్ డిటెక్షన్ అండ్ ఇంటీమేషన్‌కు లభించింది. 13 ప్రాజెక్టులకు తతీయ బహుమతిని అందించారు.

కొలీజియం వ్యవస్థను రద్దు చేయాలి

సరికాదని కేరళకు చెందిన పార్లమెంటు సభ్యులు పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. అగ్రవర్ణాల వారు న్యాయమూర్తులుగా ఉంటే ఎలాంటి తీర్పులు వస్తాయో రామజన్మభూమి తీర్పుతో అవగతం అయిందన్నారు. బాబ్రి మసీదు కేసుకు అన్యాయం జరిగిందని చెప్పారు. రాజ్యాంగ స్ఫూర్తితో జడ్జిల నియామకం జరగాలని, అప్పడే సామాజిక న్యాయం జరుగుతుందని చెప్పారు. అదే విధంగా గవర్నర్ వ్యవస్థ వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ముందుగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి రైల్వే యూనియన్ నాయకులు అనపర్తి గుప్తా, గౌతమ బుద్ధ విగ్రహానికి ఇన్సాఫ్ రాష్ట్ర కన్వీనర్ సయ్యద్ అఫ్సర్, బాబూజగ్గజ్జీవన్‌రామ్ విగ్రహానికి సోషల్ వెల్ఫేర్ ఉద్యోగి దేవరపల్లి అంకమ రాజు పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఎం.ఏ.గఫూర్ రాజ్యాంగ పీఠిక చదివి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బుట్టి రాయప్ప స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రముఖ న్యాయవాది అబ్దుల్ మతిన్, ఆవాజ్ నాయకులు ముజఫర్ అహ్మద్, డీహెచ్‌పీఎస్ విజయవాడ నగర అధ్యక్షులు సంగుల పేరయ్య పాల్గొన్నారు.

ఫ్లైవంతెనలు నిర్మించాలి

ప్రజాశక్తి - గుడివాడ

గుడివాడ పట్టణంలోని రైల్వే గేట్ల పై ఫ్లైఓవర్ నిర్మించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్ సి పి రెడ్డి డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న ఆర్‌సిపి రెడ్డి

స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాల నుండి పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నానని చెబుతూ పట్టణ ప్రజలను ఎమ్మెల్యే కొడాలి నాని, ఎంపీ బాలశౌరిలు మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. గుడివాడలో ప్రధానమైన రెండు రైల్వే గేట్లపై ఫ్లై ఓవర్ నిర్మిస్తామని గత 20 సంవత్సరాల నుండి పాలకులు మోసం చేస్తూ వస్తున్నారన్నారు. నేటికీ ఫ్లై ఓవర్ నిర్మించకపోవడంతో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నికల్లో ప్రధాన హామీ కింద ఎమ్మెల్యే కొడాలి నాని ఫ్లైఓవర్ నిర్మిస్తామని హామీ ఇచ్చారన్నారు. రైల్వే డబల్ ట్రాక్ అయిన తర్వాత రోజుకు సుమారు 50 నుండి 100 గూడ్స్ ట్రైన్లు వెళ్లడం వలన రైల్వే గేట్ల వద్ద ప్రజలు ప్రయాణికులు నరకం చూస్తున్నారన్నారు. గేటు పడినప్పుడల్లా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైల్వే గేట్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యదర్శి రజిని, హసీజా తదితరులు పాల్గొన్నారు

పేకాట శిబిరాలపై ఆకస్మిక దాడులు

ప్రజాశక్తి-ఘంటసాల

పేకాట, జూదాలు ఆడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఘంటసాల ఎస్ఐ కుడిపూడి శ్రీనివాస్ హెచ్చరించారు. ఘంటసాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘంటసాల పెద్దగూడెం, శ్రీకాకుళం

శివార్లలో జూదం ఆడుతున్నట్లు ఎస్ఐ శ్రీనివాసుకు అందిన విశ్వసనీయ సమాచారంతో పోలీసు సిబ్బందితో కలిసి ఎస్ఐ శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పెదగూడెంతో జూదం ఆడుతున్న నలుగురిని అరెస్టు చేయడంతో పాటు రూ. 1070ల నగదు స్వాధీనం చేసుకోగ, శ్రీకాకుళంలో శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి రూ. 1525ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వివరించారు. ఘంటసాల పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట, జూదాలు ఆడేవారి పై కఠిన చర్యలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు.

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-నాగాయలంక

నాగాయలంకలోని శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి దేవాలయ ప్రాంగణంలో స్వచ్ఛంద అన్న ప్రసాద వితరణ సేవా కమిటీ ఆధ్వర్యంలో నిరుపేదలైన సీనియర్ సిటిజన్లు, వికలాంగులకు అన్నదానం చేశారు. నాగాయలంక మండలం మర్రిపాలెం వాస్తవ్యులు స్టేట్ ఔట్ సోర్సింగ్ డైరెక్టర్ మద్ది వెంకటనారాయణ (చిన్నా) ధర్మపత్ని విఘ్నేశ్వరి, కుమారులు సుభాష్, ప్రకాష్ పంపిణీచేశారు. చిన్నా పుట్టినరోజు సందర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. పొన్నపల్లి చిన్న ,లంకమ్మ, పడవల సుబ్బారావు,రానంశెట్టి పాపారావు, శేషుబాబు,రాణి, దాత మద్ది చిన్నా తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత : బాలశౌరి

ప్రజాశక్తి-ఘంటసాల

రాష్ట్రప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. శనివారం దాలిపర్రు వద్ద గుండేరు నీటిని లిఫ్ట్ చేసేలా రూ. 19.90 లక్షలతో ఏర్పాటు చేసిన రెండు ఎత్తిపోతల పథకాలను, దానికి సంబంధించిన షెడ్ ను అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబుతో కలసి ఎంపీ ప్రారంభించారు. అనంతరం లంకపల్లి పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి నుంచి ప్రస్తుతం సీఎం జగన్మోహన్ రెడ్డి వరకు రైతు సంక్షేమాన్ని కాంక్షిస్తూ వారికి అండగా నిలిచారన్నారు. కృష్ణా డెల్టాను సస్యశ్యామలం చేసేలా పులిచింతల ప్రాజెక్టుకు రాజశేఖర్ రెడ్డి శ్రీకారం చుట్టగా, 40 టిఎంసిల నీరు అందుతుందన్నారు. రైతాంగాన్ని గురించి ఆలోచించి సీఎం జగన్మోహన్ రెడ్డి వైఎస్సాఆర్ రైతు భరోసా కింద అకౌంట్లలో నగదు జమ చేశారన్నారు. నూటికి 60 శాతం మంది వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తుంటారని, రైతు బాగుంటేనే అందరం బాగుంటామనేది నిజమన్నారు. తెనాలి ఎంపీగా ఉన్న సమయంలో గుండేరు నుంచి వధాగా పోయే నీటిని ఘంటసాల పరిసర ప్రాంత రైతాంగం వినియోగించుకునేలా బెడ్ రెగ్యులేటర్ ను రూ. 90 లక్షలతో ఏర్పాటు చేయగా, ఆ ప్రాంత రైతులకు ఎంతో ప్రయోజనం చేకూర్చిందన్నారు. భీమనది ఛానల్ చివరి భూములైన లంకపల్లి, దాలిపర్రు, పూషడం, యండకుదురు, మాజేరు గ్రామాల పరిధిలో ఉన్న వ్యవసాయ భూములకు పూర్తి స్థాయిలో సాగునీరు లభ్యం కాక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా గుండేరు నుంచి నీటిని ఎత్తిపోతల పథకం ద్వారా అందించేందుకు ఈ పథకాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం రూ. 5 కోట్ల వరకు అవసరమవుతుందని చెప్పినా తక్కువ ఖర్చుతో నీటిని విడుదల చేశామన్నారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ 225 నిషేదిత భూముల సమస్యను పరిష్కరించి రైతులకు మేలు చేసిందని వైసీపీ ప్రభుత్వమేనన్నారు. ఎదురుమొండి వారధి నిర్మాణం కోసం నాబార్డు నిధులు కేటాయించారన్నారు. వైస్ ఎంపీపీ మాడెం నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దివి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు, జడ్పీటీసీ తుమ్మల మురళీకష్ణ, ఎంపీపీ వేమూరి రజనీ కుమారి, వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్రబాయి, వైసీపీ మండల కన్వీనర్లు వేమూరి వెంకట్రావ్, వేమూరి గోవర్ధన్, సర్పంచ్ లు దున్నా విజయలక్ష్మి, ముళ్లపూడి పట్టాభి రామారావు, రాచూరి ప్రసాద్ బాబు, లంకపల్లి పీఏసీఎస్ చైర్పర్సన్ గల్లా గిరీష్ నాయుడు, ఇరిగేషన్ ఎస్ఈ ఎస్.తిరుమలరావు, కెసి డివిజన్ ఈఈ టి.వి.ఆర్.కష్ణారావు, డ్రైనేజీ డివిజన్ ఈఈ కె.శ్రీనివాసరావు, డిఈ సిహెచ్.మురళీ కష్ణ రావెళ్ల రవికిరణ్, ఇమ్మానియేలు, జేఈ అబ్దుల్ కరీమ్, కె.వి.సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు వైసీపీ నేతలు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

బాలశౌరిని అభినందిస్తున్న ప్రజాప్రతినిధులు

నిబంధనలు సడలించాలని రైతు సంఘం ధర్నా

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం పెట్టిన నిబంధన తొలగించాలని కోరుతూ ఎపి రైతుసంఘం, ఎపి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు బేతాశ్రీనివాసరావు మాట్లాడారు. అనేక కష్టాల్లో ఉన్న రైతులు పెట్టుబడులు భారమైనప్పటికీ వ్యవసాయం చేస్తున్నారన్నారు. తీరా పంట చేతికి వచ్చిన తర్వాత ప్రభుత్వం గత సంవత్సరం కన్నా తక్కువ ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేస్తామని ప్రకటించడం వారిని మరిత కష్టాల్లోకి నెట్టడమేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తుమ్మల బ్రహ్మాజీ, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి శోభనం చలమయ్య, కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొత్తూరు కిషోర్, అబ్దుల్ బారి తదితరులు పాల్గొన్నారు. పాలకేంద్రం సొసైటీ మాజీ అధ్యక్షులు మోల్పూరి పూర్ణచంద్రరావు కూడా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బేతా శ్రీనివాసరావు

బిజెపి విధానాలతో తిరోగమంలో సమాజం : ఆర్.రఘు

ప్రజాశక్తి-ఉయ్యూరు

కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం అసమానతలు, తారతమ్యాలతో కూడిన సమాజాన్ని నిర్మిస్తోందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు ఆర్.రఘు విమర్శించారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా ఉయ్యూరు శ్రామిక భవనంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రజలు సమస్యలతో అల్లాడిపోతున్నా, దేశం మట్టికొట్టుకుపోతున్నా, దేశభక్తిని జపిస్తూ రాజ్యాంగేతర శక్తిగా ఉన్న ఆర్ఎస్ఎస్ నియంరతణలోని బిజెపి చాతుర్వర్ణ వ్యవస్థ బలోపేతానికి ప్రయత్నాలు చేస్తోందన్నారు. మనుధర్మ సూత్రాలను చట్టాల్లోకి జొప్పించటానికి, భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయటానికి ప్రయత్నిస్తోందన్నారు. మతంపేరుతో ప్రజల్లో గొడవలు పెట్టడానికి నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటుందన్నారు. కొత్త చట్టాలను తెస్తుండటంతోపాటుగా, ఉన్న చట్టాలకు సవరణలు తీసుకొస్తూనే ఉంటుందన్నారు. భారత లౌకిక రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే విధంగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందన్నారు. ప్రజలంతా ఐక్యంగా నిలబడి బిజెపి-ఆర్ఎస్ఎస్ ఎత్తుగడలను వ్యతిరేకించాలని కోరారు. ఉయ్యూరు పట్టణ కార్యదర్శి బి.రాజేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శివ నాగేంద్రం, శీలం ప్రకాశరావు, బి.కీర్తి, కంబం కొండబాబు తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** ఉయ్యూరు శాఖా గ్రంథాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. టౌన్ ఎస్ఐ వీర ప్రసాద్ పాల్గొన్నారు. శివాలయం చైర్మన్ సిహెచ్ కుటుంబ రాజు, గ్రంథాలయ అధికారులు బిహెచ్ వి కృష్ణారావు, బి రమణి,స్రవంతి, ఎంజి రవి, పాఠకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్.రఘు

అడుసుమిల్లి నారాయణమూర్తి 117వ జయంతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు గ్రామ పురోగమనానికి దోహదం చేసిన ప్రగతి శీలి, విద్యాపోషకుడు, రైతుకు నేస్తం, ఎ.ఎ.ఎన్.ఎమ్ అండ్ వి.వి.ఆర్.ఎస్.అర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, పాలిటెక్నిక్ వ్యవస్థాపక అధ్యక్షులు అడుసుమిల్లి అశ్వర్ధ నారాయణ మూర్తి 117వ జయంతి పాలిటెక్నిక్ ఆవరణలో శనివారం ఘనంగా జరిగింది. అశ్వర్ధ నారాయణ మూర్తి సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియాడారు. ఆయన ఆశయాలు, కార్యాచరణ, వ్యక్తిత్వం నేటి యువతకు మార్గదర్శకాలని మేనేజింగ్ ట్రస్టీ కొడాలి వెంకట కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా 158 మంది వృద్దులైన స్త్రీ, పురుషులకు రూ. 65 వేలు విలువ గల దుస్తులు, 52 మంది విద్యార్థులకు రూ. 64 వేలు విలువ గల ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ట్రస్టీలు వల్లభనేని సుబ్బారావు, అడ్సుమిల్లి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, వల్లూరుపల్లి సత్యనారాయణరావు , వల్లూరుపల్లి రామకృష్ణ , పొట్లూరి వెంకట్రావు, అన్నే వెంకట్రావు, వల్లూరుపల్లి వెంకట కిరణ్ , చెరుకు శ్రీనివాస్ , ఉద్దంటి ప్రసాద్ , పాలిటెక్నిక్ ఎగ్జిక్యూటివ్ మెంటార్ ఎన్.ఎస్.ఎస్.వి.రామాంజనేయులు, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ ఆశా డైరెక్టర్ బి.కరుణ కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ కోదండ రామారావు , డాక్టర్ ఎం. ఆర్. సి.హెచ్. శాస్త్రి , ఎ.ఎ.ఎన్.ఎమ్ అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్ హైస్కూల్ డైరెక్టర్ శ్రీ నారాయణం శ్రీనివాసమూర్తి, స్కూల్ హెడ్ మాస్టర్ జి.మురళీకృష్ణ, వివిధ శాఖాధిపతులు, కొడాలి శరత్ బాబు, ఎం శివ ప్రసాద్ సభా కార్యక్రమం నిర్వహించారు.

దుస్తులు పంపిణీచేస్తున్న నిర్వాహకులు

28న జిల్లాస్థాయి హాకీ జట్టు ఎంపిక

ప్రజాశక్తి-పమిడిముక్కల

సిఎం కప్ క్రీడాకారుల ఎంపికలో భాగంగా ఈనెల 28న మండల కేంద్రమైన పమిడిముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి హాకీ జట్టుకు క్రీడాకారుల ఎంపికలు జరుగుతాయని వ్యాయామ ఉపాధ్యాయులు నారాయణ, బాలాస్వామి, వరలక్ష్మి, జవహర తెలిపారు. పోటీలు జరిగే క్రీడా మైదానాన్ని శనివారం వారు పరిశీలించారు. సీఎం కప్ అండర్-17, అండర్ 14 విభాగాల్లో జిల్లా స్థాయి పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవుతారని వివరించారు.

ప్రగడ కోటయ్య 27 వర్ధంతి

ప్రజాశక్తి-ఘంటసాల

చేనేత పితామహుడు కీర్తిశేషులు ప్రగడ కోటయ్య 27వ వర్ధంతి కార్యక్రమం ఘంటసాల గ్రామ పంచాయతీ వద్ద శనివారం నిర్వహించారు. ప్రగడ కోటయ్య విగ్రహానికి కోస్తాంధ్ర పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి అందే జగదీష్ వద్ద పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్వశ్రీ డోగుపర్తి సుబ్బారావు, అక్కల లీలాప్రసాద్, గోలి వెంకటేశ్వరరావు, నందం వెంకటాద్రి, కొడాలి శ్రీకాంత్, గుండు శ్రీనివాసరావు, పోలన నారాయణరావు, బండారు నాగేశ్వరరావు, శీలం నాగమల్లేశ్వరరావు, విట్టంశెట్టి వెంకటేశ్వరరావు, పంచుమర్తి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు..

పిబి సిద్ధార్థ కళాశాలవిద్యార్థుల సైకిల్ ర్యాలీ

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్ : జాతీయ పాల దినోత్సవాన్ని పురస్కరించుకుని అమూల్ డైరీ సహకారంతో పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సైకిల్ క్లబ్ ఆధ్వర్యంలో 8 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీ కళాశాల ప్రాంగణం నుండి నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ తెలిపారు. సైకిల్ క్లబ్ సమన్వయ కర్త స్టాటిస్టిక్స్ అధ్యాపకుడు శివ నాగరాజు ఆధ్వర్యంలో 70 మంది విద్యార్థినీ విద్యార్థులు భారత శ్వేత విప్లవ పితామహుడు వర్గీస్ కురియన్ జన్మదినాన్ని పురస్కరించుకుని నేషనల్ మిల్క్ డే టీ షర్టు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘాల కమిషనర్ మహ్మద్ బాబు పి.బి. సిద్ధార్థ కళాశాల ప్రాంగణం నుండి జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, స్టూడెంట్ క్లబ్స్ సమన్వయకర్త ఐ. వెంకటేశ్వరరావు, కళాశాల పూర్వ విద్యార్థులు అట్లూరి ప్రశాంత్, సుమ బిందు, అమూల్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు

అమరావతిలో ఇళ్లు నిర్మించి ఇస్తాం : వెలంపల్లి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అమరావతిలో ఇళ్ళ కోసం స్థలాలు కేటా యించామని, అందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలం పల్లి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం స్థానిక 54వ డివిజన్‌లోని 187వ సచివాలయం పరిధిలో 145వ రోజు -గడప గడపకూ మన ప్రభుత్వం పర్యటనలో వెలంపల్లి మాట్లాడుతూ ఇక్కడ అందరికీ అమరావతిలో ఇళ్లు ఇచ్చామని, త్వరలోనే ఇళ్లు కట్టించి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 54వ డివిజన్ కార్పొరేటర్ అబ్దుల్ అకిబ్ అర్షద్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, శ్రీనన్నదళం అధ్యక్షులు పోతిన వరప్రకాష్ సచివాలయ సిబ్బంది, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నియామకపత్రం అందజేత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి బీసీ సంక్షేమ సంఘం కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షునిగా పల్నాటి బాలచందర్ నియమితులయ్యారు. శనివారం హైదరాబాద్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య రాష్ట్ర అధ్యక్షులు ఎన్ మారేష్ నియామక పత్రాన్ని అందజేశారు. 20 సంవత్సరాలుగా విద్యారంగంలో అనుభవం ఉన్న బాలచందర్ సమర్థవంతమైన నాయకుడని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షలు మారేష్, పలువురు బీసి సంఘం నేతలు పాల్గొన్నారు.

ఉదయభానుపై దుష్ప్రచారాలు తగదు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జగ్గయ్యపేట నియోజకవర్గంలో పేకాట క్లబ్ నడుస్తుందని, దీనికి ప్రభుత్వ విప్ ఉదయభాను, ఆయన బంధువులు, ఆయన సతీమణి పాత్ర ఉందనేది అవాస్తవని కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. పట్టణంలోని ఉదయభాను స్వగృహంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూర్ నగర్ కు చెందిన ఒక వ్యక్తి కొంతమంది వ్యక్తులతో కలిసి పేకాట ఆడుతూ పట్టుబడ్డారని ఆ పేకాట సామినేని ఉదయభాను గాని, ఆయన ఆ బంధువులకు గానీ, ఆయన సతీమణి గాని ఎటువంటి సంబంధం లేదని అన్నారు. పేకాట ఆడుతున్నారని విషయం స్థానిక సీఐ, చిల్లకల్లు ఎస్ఐ ఆధ్వర్యంలో దాడి చేసి పట్టుకొని వారిపై కేసులు నమోదు చేశారని, ఆ పేకాటతో ఉదయభానుకి ఎటువంటి సంబంధం లేదన్నారు.

రక్షణ గోడ పేరుతో ఇళ్లు తొలగిస్తే ఆందోళన : సిపిఎం

- ఇళ్లను తొలగించకుండా రిటైనింగ్ వాల్ నిర్మించాలని 21వ డివిజన్లో ధర్నా

ప్రజాశక్తి-విజయవాడ

రక్షణ గోడ నిర్మాణం పేరుతో పద్మావతి ఘాట్ నుంచి వారధి వరకు దశాబ్దాల తరబడి ఉంటున్న ఏ ఒక్క ఇంటిని తొలగించినా స్థానిక ప్రజలను కలుపుకొని ఆందోళన చేయాల్సి వస్తోందని, ఇళ్లను తొలగించకుండా సత్వరమే గోడ నిర్మాణ పనులను ప్రారంభించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు డిమాండ్ చేశారు. ఇళ్లను తొలగించకుండానే రక్షణ గోడ నిర్మాణ పనులను చేపట్టాలని కృష్ణలంక 21వ డివిజన్ కోదండరామ ఘాట్ వద్ద రణదివెనగర్ ప్రజలను కలుపుకొని సిపిఎం ఆధ్వర్యంలో శనివారం ధర్నా జరిగింది. రక్షణ గోడ నిర్మాణం పేరుతో ఇళ్లను తొలగించవద్దని, గోడ నిర్మాణ విషయాలను స్థానిక ప్రజలకు వెల్లడించాలని, ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కార్యక్రమానుద్దేశించి బాబూరావు మాట్లాడుతూ కృష్ణానది వరద ముంపు నివారణకు కృష్ణలంక 21వ డివిజన్ పద్మావతి ఘాట్ నుంచి 20వ డివిజన్ వారధి వరకు రక్షణ గోడ నిర్మాణపు పనులను ప్రభుత్వం చేపట్టడం మంచి పరిణామమన్నారు. అయితే రక్షణ గోడ నిర్మాణం పేరుతో రణదివెనగర్ కరకట్ట దిగువన దశాబ్దాల తరబడి నివాసముంటున్న వందలాది పేద కుటుంబాలను తొలగించినట్లయితే పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తోందని హెచ్చరించారు. వరదల సమయములో స్థానిక ప్రజలు అన్ని రకాలుగా నష్టపోతున్నందున, దాని నివారణకు రక్షణ గోడ నిర్మాణం చేపట్టాలే గానీ, ప్రజలను ఇక్కడ నుంచి తొలగించి, రక్షణ గోడ నిర్మాణం చేపడతామంటే, ఆ గోడ ఎందుకు ప్రయోజనమని ప్రశ్నించారు. రాజకీయక్షపక్షాలతో కూడా అధికారులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి, ఇక్కడ జరుగుతున్న పనుల తీరు వీటిపై సమగ్రంగా పారదర్శకంగా చర్చించాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు దోనేపూడి కాశీనాద్ మాట్లాడుతూ రాణిగారితోట తారకరామానగర్ వద్ద జరిగిన రిటైనింగ్ వాల్ నిర్మాణం సమయములో అడ్డున్నాయని 150 ఇళ్లు తొలగిస్తామని చెప్పిన అధికారులు ఏకంగా 420 గృహాలను తొలగించారని, అక్కడి ప్రజలకు నిలువ నీడ లేకపోగా, చేసుకోవడానికి పని కూడా లేకుండా చేశారని, అదే పరిస్థితి ఇక్కడ తలెత్తితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీసభ్యులు పి కృష్ణ, నాయకులు కోరాడ రమణ, తాడి రమణ, లక్ష్మీనారాయణ, శ్రీరాములు, గోపి, కుమార్, ఎ లక్ష్మణకుమార్, ఎన్ పద్మా, ఎం సరోజనమ్మ, సిహెచ్ సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న నాయకులు

కరకట్టపై ప్రదర్శన : ధర్నా అనంతరం స్థానిక నివాసులతో కలిసి ప్రదర్శనగా వెళ్లి నదిలో రిటైనింగ్ వాల్ నిర్మాణం జరిగే ప్రాంతాన్ని సిపిఎం నాయకులు పరిశీలించారు. అధికారుల వైఖరిని స్థానిక ప్రజలు నాయకులకు వివరించారు. తమకు ఎటువంటి సమాచారం చెప్పకుండానే గోడ నిర్మాణం పేరుతో నదిలో జెండాలు పాతారని, తమ ఇళ్లు పోతాయేమోనని ప్రజలు నాయకుల ఎదుట తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గోడ నిర్మాణానికి ఇప్పటి వరకు పెద్ద ఎత్తున పోరాడామని, ఇళ్లను కూడా కాపాడుకోవడానికి అందరూ సిద్ధంగా ఉండాలని, అందుకు సిపిఎం అండగా ఉంటుందని సిపిఎం నేతలు భరోసానిచ్చారు.

హక్కుల గురించి ప్రతిఒక్కరూ తెలుసుకోవాలి

- ఎపి హైకోర్టు డిప్యూటీ సొలిసిటర్ హరిన్యాథ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సమాజంలోని ప్రతి ఒక్కరూ హక్కుల గురించి తెలుసుకోవాలని ఏపీ హైకోర్టులోని డెప్యూటీ సొలిసిటర్ ఎన్ హరిన్యాద్ అన్నారు. భారత రాజ్యంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. హరిన్యాద్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ భారతదేశంలో ఉందన్నారు. కోట్లాది మంది ప్రజలు, మతాలు, కులాలు, భాషలు ఉన్నా అందరినీ కలిపి ముందుకు నడిపేది భారత రాజ్యంగానికి ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి పీ. లక్ష్మణస్వామి, ప్రిన్సిపాల్ డాక్టర్ జే. లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పతాంజలిశాస్త్రి, అధ్యాపకులు నవీన్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎంపి నిధులతో అభివృద్ధి పనులకు ప్రణాళికలు

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో ఎంపి కేశినేని నిధులతో అభివద్ధి పనులు వేగవంతంగా చేయడానికి టిడిపి నాయకులు శనివారం గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. గ్రామంలో ఏర్పడిన మంచినీటి వాటర్ ట్యాంక్ గురించి తెలుసుకొని గ్రామానికి మాజీ నెట్టెం రఘురాం శనివారం గ్రామానికి వచ్చి గ్రామ సర్పంచులకు, గ్రామ పెద్దలతో చర్చించారు. ఎంపీ లాండ్స్ నిధుల నుంచి సాంక్షన్ అవుతాయో గ్రామ పెద్దలు ముందు ఎంపి నానికి ఫోన్ చేసి మాట్లాడి ఎంపీ దగ్గర నుంచి మునగచర్లకు అవసరమైన వాటర్ ట్యాంక్ , సంబంధించిన పనుల గురించి మాట్లాడారు. మునగచర్ల హైవే నుండి శనగపాడు గ్రామం వరకు వెళ్ళు మట్టి రోడ్డును తారు రోడ్డుగా మార్చుటకు ఎంపీ హామీ ఇచ్చారు.

విషపు గాలి...!

త్వరలో మనం జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని జరుపుకోబోతున్నాం. 1984లో డిసెంబర్ 2వ తేదీ రాత్రి భోపాల్‌లో జరిగిన గ్యాస్ దుర్ఘటనలో చనిపోయిన వారిని స్మరించుకుంటూ కాలుష్యంతో మానవాళికి జరిగే నష్టాన్ని ప్రతి ఏడాది ఆ తేదీన మనం గుర్తుచేసుకుంటున్నాం. భోపాల్‌లోని యూనియన్ కార్బైడ్ కెమికల్ ఫ్యాక్టరీ నుంచి మిథైల్ ఐసోసైనేట్ అనే విష రసాయనాలు లీకైన కారణంగా ఈఘటన చోటుచేసు కుందనే విషయం తెలిసిందే. అయితే ఇంత జరిగినా మనం ఎంత వరకు కాలుష్యాన్ని నియంత్రిస్తున్నామన్నదే ఇక్కడ ప్రశ్న.

ప్రపంచీకరణ, ప్రైవేటీకరణలో భాగంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు కాలుష్యాన్ని మరింత పెంచుతున్నాయనేది వాస్తవం. ఈ నేపథ్యంలోనే మానవులకు, ఇతర జీవరాసులకు హాని కలిగించి ప్రకృతి సహజ పర్యావరణాన్ని దెబ్బతీసేలా కాలుష్యం పెరిగి పోతోంది. అది గాలి, నీరు, వాయు రూపాల్లో మానవుల ఆరోగ్యానికేగాక భూమి సమతుల్య జీవావరణ క్రమానికీ హాని కలిగిస్తోంది. ప్రపంచంలో ప్రజల ప్రాణాలను బలితీసుకుంటున్న వాటిలో వాయు కాలుష్యానిది రెండోస్థానం. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) పేర్కొన్న సురక్షిత ప్రమాణాలకన్నా అధికంగా వాయు కాలుష్యం ఉన్న ప్రాంతాల్లోనే ఎక్కువ మంది ప్రజలు నివసిస్తున్నట్లు అంచనా. కానీ మన పాలకులు కాలుష్యాన్ని తగ్గించే ప్రయత్నాలు చేయకుండా మరింత ప్రమాదకర పరిస్థితులను సృష్టించే విధానాలను అవలంభిస్తున్నారు. రాష్ట్రంలో తరచూ పలు ఘటనలు చోటు చేసుకుంటున్నా కాలుష్య నియంత్రణ మండలి అధికారుల తీరులో మార్పు రావడంలేదు. సంఘటనలు జరిగినప్పుడు హడావుడి చేయడం తప్ప ఫ్యాక్టరీలు నిబంధనలు పాటిస్తున్నాయా లేదా అని పరిశీలించడం అంతంతమాత్రంగానే జరుగుతోంది. తాజాగా ఈనెల 22న ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం షేర్ మహ్మద్‌పేటలో జరిగిన ఘటనే ఉదాహరణ. అక్కడ 'గ్రీన్‌టెక్' ఫ్యాక్టరీ నుండి వెలువడిన రసాయనాలతో ఐదుగురు విద్యార్థులు అస్వస్థతకు గురికావడం ఆందోళన కలిగిస్తోంది. ఘాటైన రసాయనాల వాసనల కారణంగానే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారనేది ప్రాథమికంగా తేలింది. గతంలోనూ ఇటువంటి ఘటనలు అనేకసార్లు చేటుచేసుకున్నాయి. ఫ్యాక్టరీ సమీపంలోని పొలాల్లో పనిచేసే కూలీలు వాంతులు కావడం, తలనొప్పి రావడం, కడుపులో తిప్పడం వంటి వాటితో ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఫ్యాక్టరీ పక్కన పొలాల్లో పనిచేయడానికి కొన్నిసార్లు కూలీలు కూడా వెనుకడుగు వేస్తున్నారు. కానీ అధికారుల్లో మాత్రం కదలిక రావడంలేదు. ప్రజల ప్రాణాలుపోతేగానీ వారిలో కదలిక రాదేమో ! జగ్గయ్యపేట ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధితోపాటు పెరిగిపోతున్న కాలుష్యంపై ప్రజలు అనేక సంవత్సరాలుగా ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేస్తూనే ఉన్నారు. వివిధ రూపాల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. 'గ్రీన్‌టెక్'ను వెంటనే తొలగించాలని సిపిఎం, ఎస్ఎఫ్ఐ తదితర ప్రజా సంఘాలు పోరాడుతూనే ఉన్నాయి. తాజా ఘటనపైనా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులను కలుపుకుని ర్యాలీ, ధర్నా, రాస్తారోకో, సచివాలయం ముట్టడి వంటి ఆందోళనలు నిర్వహించారు. అనేకసార్లు ఫిర్యాదులిచ్చారు. జగ్గయ్యపేట ప్రాంత కాలుష్యంపై మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారుల తనిఖీలు, సమావేశాలు, సమీక్షలు నిర్వహించినా ఆశించిన ఫలితం రావడంలేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్య తీవ్రతను గుర్తించి, శాశ్వత పరిష్కారానికి కషి చేయకపోతే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదకర ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉంది. తాము పరిశ్రమలకు వ్యతిరేకంకాదని, కానీ హానికరమైన విధానాలకు మాత్రమే వ్యతిరేకమని ఆందోళనకారులు చెబుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో మరింత మంది ప్రాణాలను, ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టకుండా పాలకులు మేల్కోవాల్సిన అవసరం ఉంది.

శనివారం గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీలో రసాయనాలను పరిశీలిస్తున్న సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, మురళీకృష్ణ, సోమోజు నాగమణి తదితరులు

వీక్షణం

- ఎం.బి.నాథన్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.